వరుసగా ఐదో ఏడాది..
వైఎస్సార్ వాహన మిత్ర
2,75,931 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.275.93 కోట్ల ఆర్థిక సాయం..
నేడు విజయవాడ విద్యాధరపురంలో బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వరుసగా ఐదో ఏడాది..
వైఎస్సార్ వాహన మిత్ర
దేశంలో ఎక్కడా లేని విధంగా,సొంత వాహనం కలిగి స్వయం ఉపాధి పొందుతున్న ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు, ఎండీయూ ఆపరేటర్లకు, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్స్ తదితర అవసరాలకు అండగా నిలుస్తూ..
ఒక్కొక్కరికి ఏటా రూ.10,000 ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం

epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం fb.com/vaartha
PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 240, పేజీలు : 08+4 వెల : 6.50

నిత్యం లక్షలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నా,
తమ బతుకు బండి లాగడానికి మాత్రం ఇబ్బంది పడుతున్న డ్రైవర్ అన్నదమ్ములకు బాసటగా..

వరుసగా ఐదో ఏడాది..

# వైఎస్సార్ వాహన మిత్ర

2,75,931 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ. 275.93 కోట్ల ఆర్థిక సాయం..
నేడు విజయవాడ విద్యాధరపురంలో బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో
నేరుగా జమ చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



దేశంలో ఎక్కడా లేని విధంగా, సొంత వాహనం కలిగి స్వయం ఉపాధి పొందుతున్న ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు, ఎండీయూ ఆపరేటర్లకు, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్స్ తదితర అవసరాలకు అండగా నిలుస్తూ..
ఒక్కొక్కరికి ఏటా
రూ.10,000
ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం

"వైఎస్సార్ వాహన మిత్ర" క్రింద నేడు అందిస్తున్న రూ. 275.93 కోట్లతో కలిపి ఇప్పటివరకు మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ.1,301.89 కోట్లు..

ఒక్కొక్క డ్రైవరన్నకు మన ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఈ 50 నెలల్లో అందించిన సాయం అక్షరాలా
రూ. 50,000

"ఎండీయూ ఆపరేటర్లు, ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ అన్నదమ్ములకు తోడుగా ఉంటూ వారు సకాలంలో ఇన్సూరెన్స్, అవసరమైన రిపేర్లు చేయించుకునేందుకు, వారి వాహనాలను మంచి కండీషన్‌లో ఉంచుకునేందుకు.. వారు క్షేమంగా ఉంటూ, వారిని నమ్ముకున్న ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు డ్రైవరన్నల కుటుంబాలకు అండగా ఉంటున్న జగనన్న ప్రభుత్వం..

**లబ్ధిదారుల వివరాలు (వర్గాల వారీగా)**
(2023-24 సంవత్సరానికి)

| వర్గం | లబ్ధిదారుల సంఖ్య |
|---|---|
| ఎస్.సి | 67,513 |
| ఎస్.టి | 11,497 |
| బి.సి | 1,51,271 |
| మైనార్టీలు (ముస్లిం, క్రిస్టియన్) | 5,100 |
| కాపు | 25,046 |
| ఇతరులు | 15,504 |
| మొత్తం | 2,75,931 |



**"వైఎస్సార్ వాహన మిత్ర" క్రింద ఇప్పటి వరకు అందించిన మొత్తం సాయం..**

| సంవత్సరం | లబ్ధిదారులు | లబ్ధి (రూ. కోట్లలో) |
|---|---|---|
| 2019-20 | 2,36,344 | 236.34 |
| 2020-21 | 2,73,476 | 273.47 |
| 2021-22 | 2,54,646 | 254.64 |
| 2022-23 | 2,61,516 | 261.51 |
| 2023-24 | 2,75,931 | 275.93 |
| మొత్తం | | 1,301.89 |

"వైఎస్సార్ వాహన మిత్ర" పథకానికి సంబంధించి సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కొరకు
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్

శ్రీ. పినిపే విశ్వరూప్, రాష్ట్ర రవాణా శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 29 సెప్టెంబర్, 2023 నాడు ఉదయం 10 గంటలకు "వైఎస్సార్ వాహన మిత్ర" క్రింద విజయవాడ విద్యాధరపురంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానెళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సమాచార్ (గత వారం రోజుల పై విశ్లేషణ)

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం fb.com/vaartha

PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 240, పేజీలు : 08+4 వెల : 6.50

**కావేరీ జలాల వివాదం: నేడు కర్ణాటక బంద్**

**డేటా ఉల్లంఘన జరిగితే రూ. 500 కోట్ల జరిమానా**

## హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ ఇకలేరు



**మేలిమి వరివంగడ సృష్టికర్తగా ఖ్యాతి**

**84 డాక్టరేట్లు పొందిన 'పద్మభూషణు'డు**

**రామన్ మెగసెసె, ఐన్‌స్టీన్ వరల్డ్ సైన్స్ పురస్కారాలు అందుకున్న వ్యవసాయ శాస్త్రజ్ఞుడు**

**రేపు చెన్నైలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

**చెన్నై, సెప్టెంబరు 28:** భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ (98) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో గురువారం ఉదయం 11 గంటలకు తన నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. సుస్థిర ఆహారభద్రతకోసం అవిరళకృషిచేసిన స్వామినాథన్ 1925 ఆగస్టు 7న అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని కుంభకోణంలో జన్మించారు. ఆయన తండ్రి ఎంకె సాంబశివన్ సర్జన్. మెట్రిక్యులేషన్ పూర్తయిన తర్వాత స్వామినాథన్ కూడా తండ్రి బాటలోనే మెడికల్ స్కూల్లో చేరారు. కానీ 1943లో బెంగాల్‌లో చోటు చేసుకున్న క్షామన్ని కళ్లారా చూసిన ఆయన, తన మనసు మార్చుకుని వ్యవసాయ పరిశోధనల వైపు అడుగువేశారు. త్రివేండ్రం లోని మహారాజా కాలేజీలో జువాలజీ నుంచి డిగ్రీ పట్టా పొందిన ఆయన, ఆతర్వాత మద్రాసు అగ్రికల్చరల్ కాలేజీలో చేరారు. అగ్రికల్చరల్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత ఢిల్లీలోని భారతవ్యవసాయ పరిశోధనాసంస్థ (ఐఎఆర్ఐ)లో ≫2

# రాష్ట్రంలో 175 స్కిల్ హబ్‌లు

**● అన్ని నియోజకవర్గాల్లోను ఏర్పాటు ● యువతీ యువకులకు ఉపాధి కల్పన లక్ష్యంగా కార్యాచరణ: సిఎం జగన్**



**విజయవాడ, సెప్టెంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో యువతకు వారి,వారి అర్హతలు,వృత్తి నిపుణతను బట్టి ఉపాధి అవకాశాలను కల్పించాలని సిఎం జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ దిశలో ఏ ఒక్కయువతి, యువకుడు ఉపాధిలేదనే ప్రశ్న తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సిఎం జగన్ అన్ని కీలక ప్రభుత్వరంగాల అధికారులకు దిశా నిర్దేశనం చేసారు.ఆ క్రమంలో రాష్ట్రంలో మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడానికి వీలుగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం కార్యచరణ చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో స్కిల్ హబ్స్‌ను ఇప్పటి వరకు 66 స్కిల్ హబ్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అంది పుచ్చుకుంటుందన్నారు.ఇందులో భాగంగానే ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సి కంపెనీలను ఎపికి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఎపికి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన పారిశ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామన్నారు.

ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.మౌలిక సదుపాయాలు,నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు,మనకు ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుందాం,రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు నడిపిద్దామని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. టెక్నికల్‌గా పలు ఇన్నోవేషన్స్ జరగాలన్నారు.ఆ దిశలో విద్యార్థుల ఆలోచనా సరళిలో మార్పుకు కళాశాల ≫2

## మహా గణపతి జల నిమజ్జనం

**కర్నూలులో భారీ ఫైరింజన్లతో విగ్రహం ఉన్నచోటే తుంగభద్ర నీటితో నిమజ్జనం**

**180 కిలోల లడ్డు రూ. 1.21 లక్షలు**

**కర్నూలుకలెక్టరేట్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో గత నాలుగు సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వాహణ చేపడుతున్న 56అడుగుల భారీ మట్టి వినాయకుడు విశేష పూజలు అందుకుని 11వ రోజున తుంగభద్ర నదీతీరంలో అగ్నిమాపకశాఖ సిబ్బందితో భారీ ఫైరింజన్లతో తుంగభద్ర నది నీటితో విగ్రహం ఉన్నచోటునే నిమజ్జన కార్యక్రమం చేయడం జరిగింది.

వేదపండితుల మంత్రోచ్చారణలతో సాంప్రదాయబద్దంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలో 56 అడుగుల గజరాజ వినాయకుడు విశేష పూజలు అందుకుని గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు,అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తబృందం వారు నిర్వహించడం జరిగింది.సాయంకాలం 4గంటల నుండి పూజా కార్యక్రమాలు,మహా మంగళహారతి నిర్వహించడం జరిగింది.ఈ కార్య క్రమానికి అతిథులుగా కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య,కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మోహన్‌రెడ్డి,కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విజయమనోహరి, టీజీవీ గ్రూప్ సంస్థల అధినేత, టిడిపి నాయకులు టిజి భరత్, బిజెపి నాయకులు హరీష్,విశ్వహిందూ పరిషత్ నాయకులు, భజరంగదళ్ నాయకులు,కార్పొరేటర్లు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ మట్టి గణపతిని ప్రతిష్ఠించి కర్నూలు నగరానికి మంచి పేరు తెచ్చిన లక్ష్మీనరసింహా వినాయక బృందాన్ని ప్రశంసించారు.వీరిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ప్రతిఒక్కరు కూడా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.ఈ భారీ వినాయకుడి ఆశీస్సులతో కర్నూలు ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్థించారు.కర్నూలు నగరం మతసామరాస్యానికి ప్రతీక అని హిందు,క్రిస్టియన్,మైనార్టీ అనే బేధభావం లేకుండా ఏ ≫2




భారీ ఫైరింజన్లతో విగ్రహం ఉన్నచోటు తుంగభద్ర నీటితో నిమజ్జనం చేస్తున్న దృశ్యం



## లోకేష్ 'యువగళం' పాదయాత్ర వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర వాయిదా పడింది.ఈ నెల9వ తేదిన మాజీ సిఎం చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో నిందితునిగా చంద్రబాబు అరెస్ట్ అయ్యారు. దాంతో నారా లోకేష్ అదే రోజు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంలో పాదయాత్ర నిలిపివేసారు.అనంతరం ఆయన ఢిల్లీలో మకాం చేసారు. అక్కడ వివిధ రాజకీయ పక్షాల మద్దతును చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా కూడకడుతున్నారు.రాష్ట్రపతిని కలిసి ఈ విషయంపై ఫిర్యాదు చేసారు.మరో పక్క తండ్రి విడుదల కోసం న్యాయపోరాట అంశాల్లోను ఆయన బిజీగా ఉంటూ వచ్చారు.ఈ క్రమంలో తాను నిలిపివేసిన పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. టిడిపి రాష్ట్ర పార్టీ ఆయన పాదయాత్రను ఈ నెల 29 రాత్రి 8.15గంటలకు ఆయన ఎక్కడ నుంచి పాదయాత్ర ప్రారంభిస్తారని షెడ్యూల్ ప్రకటించింది. ఈ పరిణామాల నడుమ అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ≫2

## ఇది 'ధర్మపోరాటం'

**చంద్రబాబును విడుదల చేసేదాకా ఉద్యమిస్తాం**

**16వ రోజు నిరసనలో హోరెత్తిన టిడిపి శ్రేణులు**



ఎచ్చెర్ల నియోజకవర్గంలోని బుడగట్లపాలెంలో మత్స్యకారులతో కలిసి పొలిట్‌బ్యూరోసభ్యుడు కళా వెంట్రావు జలదీక్ష చేపట్టిన దృశ్యం

**అమరావతి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలపాలని అనునిత్యం శ్రమించే చంద్రబాబును జైలులో పెట్టటం ద్వారా జగన్‌రెడ్డి తన ఫ్యాక్షన్ మనస్థత్వాన్ని మరోసారి బయటపెట్టుకున్నారని టిడిపి శ్రేణులు విమర్శించారు.. 40ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎటువంటి అవినీతి మచ్చలేని రాజకీయ నాయకుడు చంద్రబాబు మాత్రమే అన్నారు.. అలాంటి వ్యక్తిపై జగన్‌రెడ్డి ప్రజాక్షేత్రంలో ఎదురొడ్డి నిలవటం కష్టమని భావించే ఎన్నికల సమయంలో రాజకీయంగా వేధించేందుకు సిద్ధమయ్యారని టిడిపి నేతలు ధ్వజమెత్తారు. 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా 16వ రోజు రాష్ట్రవ్యాప్తంగా గురువారం రిలేనిరాహారదీక్షలు చేపట్టారు.. ప్రపంచంలో తొలిసారిగా ఒక నాయకుడి కోసం ప్రపంచం మెత్తం నిరసనలు చేయటం చూస్తున్నామన్నారు. చంద్రబాబు జగన్‌రెడ్డిలా బెయిల్ మీద బతికే వ్యక్తి కాదన్నారు.

ధర్మం కోసం తానుచేయని తప్పు కోసం చంద్రబాబు పోరాడుతున్నారని అన్నారు. తప్పు ఒప్పుకోండి శిక్ష తగ్గుతుంది అన్న సిఐడి అధికారుల మాటలకు నా తప్పేంటో ఆధారాలతో చూపించి ఎంత శిక్ష అయినా వేసుకోండని అధికారులకు ఛాలెంజ్‌చేసిన ఆయన నిజాయితీ జగన్‌రెడ్డికిఉందా అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా ఎన్నికుట్రలు చేసినా 2024లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయటం తథ్యమన్నారు. పొన్నూరు నియోజకవర్గం మామి ≫2




గురువారం ఇన్నర్‌రింగ్‌రోడ్‌పై విడియో ప్రదర్శన నిర్వహించిన పట్టాభి

## 'ఇన్నర్'పై ప్రభుత్వం చెప్పేవన్నీ అసత్యాలే

**2016లోనే కుట్రంతా తెలుసన్న 'కరకట్ట కమల్‌హాసన్' పొంతనలేని మాటలు**

**ఇన్నర్‌రింగ్ రోడ్‌పై నాటి ప్రభుత్వ నిర్ణయాలు, వాస్తవాలు, ఆధారాలతో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ వీడియో చిత్ర ప్రదర్శన**

**అమరావతి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** నాడు సిఎంగా ఉన్న చంద్రబాబు దూరదృష్టిలో భాగంగా రాజధానిలో అమలు చేయాలనుకున్న ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్టు నిర్మాణంపై ఈ దిక్కుమాలిన ప్రభుత్వం నీతిమాలిన వైఎస్సార్సీ నేతలు, మంత్రులు అసెంబ్లీ, మండలిలో ఇచ్చిమొచ్చినట్టు కారుకూతలు కూశారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు.. విభజన అనంతరం నూతన రాష్ట్ర రాజధానికి కీలకంగా ఉండేలా నాడు ఎపి సిఎంగా ఉన్న చంద్రబాబు ఇన్నర్ రింగ్‌రోడ్ నిర్మాణ ప్రతిపాదన తెరపైకి తీసుకొచ్చారన్నారు. మొత్తంగా మూడు రింగ్‌రోడ్లు రాజధాని నిర్మాణంలోభాగమయ్యేలా ఉండాలని సంకల్పించి, ఇన్నర్ రింగ్‌రోడ్ (ఐఆర్ఆర్)తోపాటు ఒక అవుటర్ రింగ్‌రోడ్ (ఓఆర్ఆర్), మరోరీజినల్ రింగ్‌రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మాణ దిశగా గొప్ప ఆలోచన చేశారని అన్నారు. గురువారం ఆయన ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో మీడియా సమావేశంలోఈమేరకు వీడియో ప్రదర్శన చేశారు. ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రతిపాదనసహా, నాటి ప్రభుత్వ నిర్ణయాలు, దానికి సంబంధించిన వాస్తవాలను ఆధారాలతోసహా ప్రజలకు, మీడియాకు వివరించారు. ఈసందర్భంగా పట్టాభి మాట్లాడుతూ, తాజాగా అసెంబ్లీలో పేర్ని నాని ≫2

## 'కొండవీడు'కు పర్యాటక కళ

**యాత్రికులకు మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు: సిఎస్ డాక్టర్ జవహర్ రెడ్డి**

**పురాతన ఆలయాలు, కట్టడాల పరిరక్షణకు ప్రణాళికలు**



గురువారం కొండవీడు కోట ప్రాంతంలో కట్టడాలను పరిశీలించిన సిఎస్ జవహర్‌రెడ్డి

**యడ్లపాడు(పల్నాడుజిల్లా), సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో చారిత్రక ప్రాంతాలు కట్టడాలు అనేకంగా ఉన్నాయని, ఒక్కో జిల్లాకు ఒక్కో ప్రత్యేకత ఉందని, చారిత్రక ప్రదేశమైన కొండవీడు కోట ఇప్పుడు మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజక వర్గం యడ్లపాడు మండల పరిధిలోని కొండవీడు కోట ప్రాంతాన్ని ఆయన గురువారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా కొండవీడు కోటపై మార్నింగ్ వాక్ నిర్వహించి కొండవీటి అందాలను తిలకించి ముగ్ధులైనారు. ఈ సందర్భంగా అయన పాత్రికేయులతో ముచ్చటిస్తూ ఈ కొండవీడు కోట ప్రాచీన చరిత్ర, ప్రకృతి సంపదలకు నిలువెత్తు సాక్ష్యం. కోట ప్రాంతములో మరింత ప్రత్యేకమైన బావులు, ఇంత ఎత్తైన కొండపై ఇంత లోతైన భావుల్ని ఎలా తవ్వించారన్నది నేటికి ఎవరూ చెప్పలేనటువంటివి. ఈ ప్రాంతములో ఉన్న అపార శిల్ప సంపద నాటి అధ్భుత కళలకు ప్రతీకలు. ఎక్కడచూసినా రాతి శిల్పాలు, దేవతామూర్తుల విగ్రహాలు, విశిష్ట కట్టడాలు అకట్టుకుంటున్నాయి. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని, ఇందులో భాగంగా అటవీ, పర్యాటక, అర్కియాలజీకి సంబంధించిన శాఖల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహణ జరుగుతున్నాయని, గతంలో నిల్చిపోయిన కట్టడాలు వాటికి సంబంధించిన వివరాలను సేకరించి వాటిని పునరుద్దరణకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని, ప్రధానంగా ఇక్కడ అప్రోచ్ రోడ్డు, పర్యాటకులకు మౌళిక వసతులు కల్పనపై ప్రత్యేక దృష్టి సారించటం జరుగుతుందని, పర్యటకులకు అనువుగా ఉండేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయనతోపాటు అటవీ, పర్యాటక శాఖల అధికారులు, స్థానిక జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అలనాటి చరిత్రకు అనవాళ్లు నేటికి చెక్కు చెదరని విధంగా ఉన్నాయని, పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న కొండవీడుప్రాంతములో మార్నింగ్ వాక్ నిర్వహించటం మనసుకు ఎంతగానోఅహ్లాదకరంగాఉందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. కొండవీడు ప్రాంతములోని పురాతన కట్టడాలు, దేవతా మూర్తుల విగ్రహాలు, చెరువులు, పర్యాటకశాఖ నూతనంగా ఏర్పాటుచేసిన వివిధరకాల కార్యక్రమాలను పరిశీ లించారు.పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి, అటవీశాఖ అధికారి రామచంద్రరావు, టూరిజం శాఖ అధికారి బిజె బెన్నీ, జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌తో గౌతమ్ అదానీ భేటీ 2లో

## పేలిన గ్యాస్ సిలిండర్ మృతి చెందిన బాలిక

**కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో యువకుడి మృతి**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** గ్యాస్ సిలిండర్ పేలుడు సంభవించిన ఘటనలో ఒక బాలిక మృతి చెందగా నలుగురికి గాయాలైన సంఘటన కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి వాకతిప్పలో గురువారం చోటు చేసుకుంది. పేలుడు ధాటికి గుమ్మాలు, కిటీకీలు తలుపులు ఊడి పడటంతో పాటు గోడలు పగలిపోయాయి. బంధువులు, పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వాకతిప్ప ఉపసర్పంచ్ మామిడి మల్లిబాబు ఇంటిలో మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. మల్లిబాబు ఇంటివద్ద ఉండి చదువుకుంటున్న మనుమరాలు (కుమార్తె కూతురు) చేతి పువ్వు శ్రావణి 15 అక్కడికక్కడే మృతి చెందింది. మామిడి చినబాబు, మామిడి అమ్మాజీ, మామిడి అజయ్, చేతిపువ్వు భవానీలు గాయపడ్డారు. గాయాలైన వారిని హుటాహుటీన కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం చినబాబు పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ≫2

వార్త

మనిషి మృగంలా ప్రవర్తిస్తే
మృగం కంటే హీనుడౌతాడు.

-రవీంద్రనాథ్ ఠాగూర్

# బాలకార్మిక వ్యవస్థకు మూలం పేదరికమే!

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకుల మాట నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధి లేకపోవడమే. చట్టాలు చేసేటప్పుడు, నిబంధనలను విధించేటప్పుడు ఉన్న శ్రద్ధఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. ఇప్పుడే కాదు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండిబాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేయడం, ప్రకటనలు చేయడం, హర్షధ్వానాలు వ్యక్తం చేయడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో అవి లక్ష్యానికి దూరమైపోతున్నాయి. ఇప్పటి ప్రభుత్వాలే కాదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇదే తంతు కొనసాగుతున్నది. ఫలితంగా ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. మొన్నటి కరోనా సమయంలో బాలకార్మిక వ్యవస్థ ఎంతగా వేళ్లానుకుపోయిందో బయటపడింది. పరిశ్రమలు, హోటళ్లు, మరికొన్ని వ్యాపార సంస్థలు లాక్‌డౌన్ కారణంగా ఆనాడు మూతపడడంతో పెద్దఎత్తున బాలకార్మికులు బయటకువచ్చారు. సొంత గ్రామాలకు వెళ్లి తమ తల్లిదండ్రులను కలుసుకునేందుకు వారుపడిన ఆరాటం అంతాఇంతా కాదు. ఇప్పుడు మామూలు పరిస్థితులు ఏర్పడడంతో తిరిగి వారు ఆయా ప్రాంతాలకు వలసవెళ్లారు. మళ్లీ అదే వెట్టిలో మగ్గిపోతున్నారు. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు వచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవ విషయాలు పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. చాలామంది అధికారులకు ఈ వాస్తవాలు తెలిసినా కాగితాలమీదే రాసుకొని కాలం గడుపుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రధాని నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్‌కలాం లాంటి పెద్దలెందరో బాలల పట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపిన వారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం వయసుకు మించిన పనుల్లో పసిపిల్లలను నియమించరాదని రాజ్యాంగం చెప్తున్నది. మరొకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు, గనులు వంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరొకచట్టాన్ని తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోవడంతో బాలకార్మిక వ్యవస్థలో మార్పులు రాకపోవడం మరింత పెరుగుతుండడంతో 1986లో 57రకాల పనులకు సంబంధించి చిన్న పిల్లలతో చేయించకూడదని ఇంకో చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టాన్ని అతిక్రమించి బాలకార్మికులను పనుల్లో నియమించుకున్నవారిపై కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ప్రయోజనం చేకూరలేదు. 1994లో ఆందోళన చెందిన కేంద్రపాలకులు పటిష్టమైన చర్యలుఆదేశించారు. బాలకార్మిక వ్యవస్థను 2000 సంవత్సరం నాటికిపూర్తిగా నిర్మూలించగలమని ప్రకటించారు. అవి కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఉన్నచట్టాలతో బాలకార్మికుల వ్యవస్థను నిర్మూలించేందుకు 2006 అక్టోబరు పదిన మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే లక్షలాది మంది బాలకార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాలని నడుం బిగించారు. ఈ చట్టం ప్రకారం హోటళ్లు, ఇళ్లు, బార్లు, ఇటుకబట్టీలు ఇలా వివిధ చోట్ల పనిచేసే కార్మికులకు విముక్తి కల్పించి ప్రత్యామ్నాయం చూపాలని ఆశించారు. బాలలనుపనిలో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతో జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. అయినా ఇవేమీ ఈ వ్యవస్థను రూపుమాపలేకపోతున్నాయి. ఇతరరాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాలకు వచ్చి ఎంతో మంది బాలకార్మికులు వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న విషయం ఇప్పటికీ తరుచుగా బయటపడుతున్నది. ఆ బాలకార్మికులు వారి వారి స్వస్థలాలకు వెళ్లితే తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో ఇటుక బట్టీలు నడిచే పరిస్థితులులేవు. ఒకటేమిటి హోటళ్ల పరిస్థితిఅలాగే ఉంది. చట్టాలు తెచ్చామని సంబరపడిపోతే సరిపోదు అమలుకు అవసరమైన సిబ్బందిని, వాతావరణ పరిస్థితులను కల్పించాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఒక విషయాన్ని విస్మరిస్తున్నారు. వీటన్నింటికి మూలం పేదరికమే. లేతవయసులో చదువుసంధ్యలతో ఆటపాటలతో కళ్ల ముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతున్నారో ఒక్కసారి ఆలోచించాలి. పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థికపరిస్థితే అన్నది నగ్నసత్యం. ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే చదువులు మాన్పించి వెట్టిలోకి నెట్టేలా చేస్తున్నది. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలు వదిలి చట్టాలు తెచ్చుకొని సంబరపడడం మనలను మనం మోసం చేసుకోవడమే.

మనిషి ఘనత పడిపోకపోవడంలో గాక, పతనమైన ప్రతిసారి మరల లేవడంలో ఉన్నది.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

ప్రాచీన మూఢవిశ్వాసాలను అంటిపెట్టుకోక, నవ్యసత్యాల కోసం సంసిద్ధుడవై ఉండు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### కఠిన చర్యలు తీసుకోవాలి

ఇటీవలి కాలంలో అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఢిల్లీ మెట్రోరైళ్లు నిలుస్తున్నాయి. నిత్యంఏదో ఒక విచిత్రకరమైన సంఘటనలు అందులో చోటు చేసుకుంటున్నాయి. మెట్రోరైళ్లో ప్రయాణికులు ఉన్నారనే విషయాన్ని మరచిపోయి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ ప్రయాణికులందర్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రేమించుకున్న యువతీయువకులు కొంత మంది వారు ఇంట్లో, లేదా ఏదో పబ్లిక్ పార్కులోకి వెళ్లినట్లు కొన్ని చేయరాని పనులు చేస్తున్నారు. అలాగే మరికొంత మంది ధూమపానం చేస్తున్నారు. బస్సుల్లో, రైళ్లల్లో ధూమపానం చేయడం నేరం. ఇలా చేయడం వల్ల అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగి రైళ్లలో ప్రయాణించే వారంతా చనిపోయే ప్రమాదముంది. గతకొన్ని నెలలక్రితం ఒడిశా రాష్ట్రంలో రైలు ప్రమాదం జరిగి కొన్ని వేలమంది చనిపోయారు.

-కూరపాటి శ్రావణ్, జనగామజిల్లా

### పేద పిల్లల చెంతకు ఐబి చదువు

ఒక వ్యక్తి బాగుపడితే ఆ కుటుంబం బాగుపడుతుంది. అటువంటి కొన్నికుటుంబాలుబాగుపడితే గ్రామం అభివృద్ధి చెందుతుంది. అలాంటి కొన్నిగ్రామాలు అభివృద్ధి పథంలో నడిస్తే రాష్ట్రం అభివృద్ధిపరుగులు తీస్తుంది. ప్రతి పేద విద్యార్థి ఉన్నతంగా చదవాలనే ఆశయంతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లుగా విద్యకు ఎనలేనిప్రాధాన్యత కల్పించింది. 1వ తరగతి నుంచి 10వ తరగతివరకు అన్నిప్రభుత్వ పాఠశాలల్లోఇంగ్లీష్ మీడియం తీసుకువచ్చింది. నాడు, నేడు పనులతో సర్కారు బడులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దింది. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్ ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది. ఒకటవ తరగతి నుంచి ప్రారంభించి యేటా ఒక తరగతి చొప్పున పెంచుతూ ప్లస్ 2వరకు ఐబి బోధన అందించేందుకు చర్యలు తీసుకుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మహిళా రైతులను గుర్తించాలి

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలి. రుణాలు, వ్యవసాయ పరికరాలు, రైతు సంఘాలలో ప్రధానమైన బాధ్యత కూడా అమలుచేయాలి. నిధుల కేటాయింపులో నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రత్యేకమైన మహిళ రైతు సదస్సు నిర్వహించాలి.

- వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### పర్యావరణాన్ని పరిరక్షించాలి

వాతావరణంలో సంవత్సరంసంవత్సరానికి విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎండ, వాన, చలి, అన్నీ సహజ స్వరూపాన్నికోల్పోయి విపరీతపరిణామాలు చూపిస్తున్నాయి. ప్రకృతివైపరీత్యాలు సంభవిస్తున్నాయి. కాలాలు, రుతువులు అన్నీ గతులు మార్చుకుంటూ మన గతిని, ప్రగతిని మార్చేస్తున్నాయి. ఒకరకంగా మాడ్చేస్తున్నాయి. పచ్చని చెట్టు, అనువైనవాతావరణం కరువై మేఘాలు నీరై వర్షించడం మానేసి నిప్పై మెరుపులతో పిడుగుల విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఉప్పెనలై ఊళ్లను ముంచేస్తున్నాయి. ప్రకృతి సమతుల్యాన్ని ప్రశాంతంగా కాపాడేనిశ్చల, నిర్మల సముద్రాలు సైతం అనేక జీవనదుల ద్వారా చేరిన అణు విధ్వంసపు ఆనవాళ్లను, సర్వమానవాళి విసర్జనల వ్యర్థాల వికృతాన్ని మురుగు కాలుష్యాన్ని చివరకు కాటికి చేరే కళేబరాలను సైతం ఉస్సురంటూ మోస్తూ ఉప్పెనలుసృష్టిస్తూ ఊళ్లకుఊళ్లు నేలమట్టం చేస్తున్నాయి. ఈ విధ్వంసాలలో పశుపక్ష్యాదులు, అనేక జీవరాశులు కూడాప్రాణాలు కోల్పోతున్నాయి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### పేదలకు అవకాశం ఇవ్వాలి

నీతి నిజాయితీ సేవాగుణం గల పేదవారికే తెలంగాణ శాసన సభ ఎన్నికలలో పోటీచేసేందుకు అవకాశం కల్పించాలి. వీలయితే ఇలాంటి గుణాలున్న వారినే ముఖ్యమంత్రిని చేయాలి. ఇలాంటి వారు అధికార పదవుల్లో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. అన్ని వర్గాల వారు ప్రయోజనం పొందుతారు. అందరికి అవకాశాలు కల్పించే కాంగ్రెస్ పార్టీ గతంలో కూలిపని చేసుకుని బతికిన నిరుపేదను సిఎం సీట్లో కూర్చోబెట్టింది. అన్నిపార్టీల వారు దీన్నిఆదర్శంగా తీసుకోవాలి. కులం, మతం, ధనం వంటి వాటికి కాకుండా నీతి, నిజాయితీ సేవాగుణం గల వారికి ప్రాధాన్యతనివ్వాలి.

-ఎన్.రామకృష్ణ, నల్గొండజిల్లా

### చట్టాల్లో మార్పులు తేవాలి

ప్రజాజీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని, వారు మాట్లాడే విధానం వారు ప్రాతినిధ్యం వహించే ప్రజలపైనా ప్రభావం చూపుతుందన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు నేటి రాజకీయ నాయకులకు సరిగ్గా వర్తిస్తాయి. ఈ మధ్యకాలంలో నేతలుఇష్టారాజ్యంగా మాట్లాడడం, అభ్యంతరకరమైన పదజాలంతో మాటల తూటాలు పేల్చడం సర్వసాధారణమైపోయింది. ఇటువంటి పదజాలాన్ని వాడేవారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు మార్చాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యావిధానంలో మార్పులు అవసరం

**కత్తులు దూసే విద్య వ్యాపారంలో బలవుతున్న బాలల జీవితానికి రక్షణ కల్పించాలి. విద్యార్థులకు విరామ సమయం, ఆటలాడుకునే హక్కు, తగిన సౌకర్యాలు విద్యాసంస్థలు కల్పించాలి. విద్యావేత్తలు సూచించిన విధంగా ఏ తరగతి సిలబస్ ఆ తరగతిలో మాత్రమే బోధించేలా చర్యలు తీసుకోవాలి. భావిభారత పౌరులకు నాణ్య మైన జీవనానికి గ్యారెంటీ ఇస్తూ పనిహక్కును అంటే ఉద్యోగ గ్యారెంటీని కల్పించి ఆపేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని అరికట్టాలి. అప్పుడు మాత్రమే అత్యంత ఆనందదాయకమైన దేశాలసరసన మనదేశం చేరుతుంది. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన ఆనంద దాయక దేశాల జాబితాలో మనదేశం అన్నింటికన్నా చివరిన 136 దేశాలలో 126 వస్థానంలో ఉంది అంటే ఈ దేశంలోనే ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారో అర్థంచేసుకోవచ్చు.**

జి.వెంకటేశ్వరరావు

విద్య అనేది ఒక సామాజిక వస్తువు. ఇది సరుకు కాదు. దీనిని మార్కెట్లో అమ్మడం, కొనడం చేయకూడదు. ప్రైవేటీకరణ అనేది విద్యా హక్కును కుదిస్తుంది అంటారు నెల్సన్ మండేలా. 1990లో నూతన ఆర్థిక సంస్కరణల ప్రారంభమైన తర్వాత ప్రభుత్వాలు అన్నిరంగాలతోపాటు విద్యను కూడా తమ పౌరులకు అందించవలసిన సామాజిక బాధ్యత నుండి తప్పుకొని మార్కెట్ శక్తుల చేతిలోకి పూర్తిగా అప్పగించే దిశగా ప్రయాణం ప్రారంభించి ఇప్పటికే మూడు దశాబ్దాలు దాటింది. భారతదేశంలో 1978లోప్రైవేట్ విద్యా సంస్థలలో 3.4 శాతం ఉన్న విద్యార్థులు 1993 నాటికి 9.2 శాతంగా, 2021-22 యుడిఐఎస్‌ఇ ప్రకారం 2022 నాటికి ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు 33శాతానికి పెరిగారు. ప్రైవేట్ పాఠశాలల సంఖ్య 2.3శాతం నుండి నేడు 23 శాతానికి చేరాయి. ఈ గణాంకాలు గత మూడు దశాబ్దాల కాలంలో దేశంలో పాఠశాలవిద్యలో 90ల తర్వాత పెరిగిన ప్రైవేటీకరణ వేగాన్ని తెలియచేస్తుంది. దాదాపు 8కోట్ల 83లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. 35 లక్షల 41వేల మంది ఉపాధ్యాయులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు. వీరు మొత్తం ఉపాధ్యాయుల్లో 38శాతం ఉన్నారు. యునెస్కో వారి జిఇఎమ్-2022 నివేదిక ప్రకారం 2014 నుండి స్థాపించిన 97వేల పాఠశాలలో 67వేల పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలున్నాయి యునెస్కో గణాంకాల ప్రకారం 187దేశాలలో పాఠశాల విద్యను ప్రైవేట్‌పరం చేసిన దేశాల్లో 15వస్థానంలో ఉంది అంటే భారత్‌లో పాఠశాల విద్య ఎంతవేగంగా మార్కెట్‌పరం అవుతుందో అర్థంచేసుకోవచ్చు. చైనాలో ప్రాథమిక పాఠశాలలో 8.9శాతం సెకండరీ పాఠశాలలో 14.4 శాతం విద్యార్థులు మాత్రమే ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నారు. మన పొరుగునే ఉన్న శ్రీలంకలో సైతం ప్రాథమిక స్థాయిలో 3.2 శాతం మంది విద్యార్థులు మాత్రమే ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారని యునెస్కో గణాంకాలు తెలియచేస్తున్నాయి. భారతీయ సమాజంలో పిల్లలను చదివించుకోవాలని ఆకాంక్ష పెరగడం ఒక సానుకూలం అంశం. గతంలో లాగా పిల్లలకు నాలుగు అక్షరముక్కలు వస్తే చాలు అనుకునే దశ నుండి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఈ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను స్థాపించి నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వం విఫలం కావడం విద్యార్థులు ప్రైవేట్ బాట పట్టడానికి ఒకప్రధాన కారణం. యునెస్కో జిఇఎమ్-2022 ప్రకారం ప్రైవేట్‌కు వెళుతున్న విద్యార్థుల్లో 73శాతం తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందటంలేదని, ఇంగ్లీషు మీడియం విద్య కోసం 12శాతం మంది, 10.2 శాతం ప్రభుత్వ స్కూలు అందుబాటులో లేకపోవడం వలన, 4.7 శాతం ఇతర కారణాలు ప్రైవేట్ బాటపడుతున్నారని తెలియచేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో ప్రతియేడు పాఠశాలలకు ఒక పాఠశాలలో ఐదు తరగతుల వరకు ఒకే ఒక ఉపాధ్యాయుడు బోధిస్తున్నాడు. కానీ ప్రైవేట్ పాఠశాలల్లో 81.4శాతంపాఠశాలలు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఉండకూడదు అని అనేక నివేదికలు, ఎన్‌ఇపి వంటివి సూచించిన ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై బోధనేతర పనులతో బోధనా సమయం హరించుకుపోతుంది. ఇది ప్రభుత్వ పాఠశాలలో విద్యానాణ్యతను తీవ్రంగా దెబ్బతీస్తుంది. అందువల్ల ప్రభుత్వ పాఠశాలలు సామాన్య ప్రజలను నమ్మకాన్ని కోల్పోతున్నాయి. ఐదు తరగతులకు ఒకే ఒక ఉపాధ్యాయునిచే బోధించడం అంటే విద్యాహక్కును నిరాకరించడమే అవుతుంది. కేంద్ర విద్యాశాఖ గణాంకాల ప్రకారం ఇప్పటికే దేశవ్యాప్తంగా 1:30 నిష్పత్తిలో 10లక్షల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి మొత్తం ఉపాధ్యాయులు 15.7 శాతం అంటే ప్రభుత్వ విద్యపై ప్రభుత్వాల ప్రేమ అర్థమవుతుంది. జాతీయ విద్యావిధానం 1986 కూడా ప్రాథమికస్థాయిలో మాతృ



భాషలో బోధన క్రీడలకు వ్యాయామానికి సముచితస్థానం లౌకికత మానవత విలువలు పెంపొందించడం, విద్యలో సమాన కారకాలు కల్పించడం వంటి లక్ష్యాలను నిర్దేశించింది. నూతన విద్యావిధానం కూడా దాదాపుగా అదేలక్ష్యాలను సూచించింది. దాదాపుగా దేశంలో సగంమంది పిల్లలు చదువుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వహణ, బోధనా విధానాలపై పర్యవేక్షణ లేకుండా భవిష్యత్తు భారతాన్ని నిర్మించలేరు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు సామర్థ్యాలు ఆశించిన మేర లేవనేది అసర్ నివేదిక, యునెస్కో జిఇఎమ్ రిపోర్టుల ద్వారా స్పష్టం అవుతుంది. రెండవ తరగతి స్థాయి పాఠ్యపుస్తకాన్ని చదవగలిగిన 3వ తరగతి విద్యార్థులు 20.5శాతం, ఐదో తరగతి విద్యార్థులు 42.8శాతం, ఎనిమిదో తరగతి విద్యార్థులు 69.2 శాతంమంది మాత్రమే ఉన్నారు. అంటే ఈ విద్యాసంస్థల్లో నాణ్యతను అర్థం చేసుకోవచ్చు. విద్యా ప్రైవేటీకరణ విద్యారంగంలో నూతన సవాళ్లను ఎదుర్కోవాల్సివస్తుంది. ప్రైవేటీకరణ విధానాలు పాఠశాలలో పెట్టుబడి పెట్టి నిర్వహించడం వరకే పరిమితం కావడం లేదు. విద్య ప్రాథమిక లక్ష్యాన్ని మరిచిపోయేలా నూతన లక్ష్యాలను, నిర్వహణ విధానాలను ప్రవేశపెడుతున్నాయి. ఇవి మార్కెట్ విలువలను పెంచే విధంగా విద్యను మార్చి విద్యలో మాధుర్యాన్ని కోల్పోయేలా చేస్తున్నాయి. విద్యాసంస్థల మధ్య లాభాల పోటీలో భాగంగా పాఠశాలల పనివేళలను పెంచడం, పాఠశాల స్థాయిలోనే పోటీ పరీక్షలకు సంసిద్ధులు చేసే పేరుతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతున్నాయి. దేశంలో సంఘటిత రంగంలోపనిచేస్తున్న వారు ఆరుశాతం మాత్రమే ప్రస్తుతం ప్రతి సంవత్సరం 24 మిలియన్ల మంది ఉద్యోగాల కోసం సిద్ధం అవుతున్నారు. కానీ వారిలో అరమిలియన్ మంది మాత్రమే సంఘటిత రంగంలో ఉద్యోగం పొందగలుగుతున్నారు. ఈ సంఘటిత రంగంలో ఉద్యోగం కోసం తల్లిదండ్రులు నాణ్యమైన విద్య అందుతుంది అనే ఉద్దేశ్యంతో కార్పొరేట్ విద్యాసంస్థలలో లక్షల రూపాయల ఫీజులను చెల్లించి వారి పిల్లలను చేరుస్తున్నారు. కానీ ఈ విద్యాసంస్థలు విద్యార్థుల మానవ మేధస్సుగా కాకుండా ఒక రోల్ నెంబర్‌లాగా చూడడం, ర్యాంకుల యంత్రాలుగా భావించడంతో విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడి గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థుల ఆత్మహత్యలను కూడా చూడవలసి వస్తుంది. ఎన్‌సిఆర్‌బి గణాంకాల ప్రకారం 18 సంవత్సరాలలోపు విద్యార్థులు ఆత్మహత్యలు 2021 నాటికి మొత్తం ఆత్మహత్యలలో ఎనిమిది శాతానికి చేరాయి. 2017 నాటి కంటే 70శాతం పెరిగాయి. ప్రైవేట్ రంగంలో విద్యాసంస్థలను నియంత్రించడానికి ప్రతిరాష్ట్రంలో వేర్వేరు నిబంధనలున్నాయి. మన రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల నియంత్రణకు 1993 జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చారు. దాని ప్రకారం పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ నిష్పత్తి 1:20, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో 1:40 మించకుండా ఉండాలి. కానీ అనేక అధిక శాతం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యలో 1:30 ఇతర సెక్షన్‌లలో 1:60 అని వేదికలుతెలియచేస్తున్నాయి. 3.75 లక్షల కోట్ల డాలర్ల జిడిపితో ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం 2025 నాటికి చేరిప్రపంచంలో ఐదు ట్రిలియన్ల డాలర్లతో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆవిర్భవించబోతుందని ప్రధాని ఘనంగా చెప్పుకుంటున్న దేశంలో భావిభారత పౌరుల విద్యకోసం మూడు శాతంలోపు మాత్రమే ఖర్చు పెడుతూ విద్యను అందించవలసిన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ చేతుల్లో పెట్టడం దేశభక్తి అవుతుందా? విద్యార్థులకు అసమాన అవకాశాలను కల్పించే ఈ విద్యావ్యవస్థను మార్చి కొఠారి కమిషన్ సూచించిన విధంగా కామన్ స్కూల్ విధానాన్ని అమలుచేయాలి. కత్తులు దూసే విద్య వ్యాపారంలో బలవుతున్న బాలల జీవితానికి రక్షణ కల్పించాలి. విద్యార్థులకు విరామ సమయం, ఆటలాడుకునే హక్కు, తగిన సౌకర్యాలు విద్యాసంస్థలు కల్పించాలి. విద్యావేత్తలు సూచించిన విధంగా ఏ తరగతి సిలబస్ ఆ తరగతిలో మాత్రమే బోధించేలా చర్యలు తీసుకోవాలి. భావిభారత పౌరులకు నాణ్యమైన జీవనానికి గ్యారెంటీ ఇస్తూ పనిహక్కును అంటే ఉద్యోగ గ్యారెంటీని కల్పించి ఆపేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని అరికట్టాలి. అప్పుడు మాత్రమే అత్యంత ఆనందదాయకమైన దేశాలసరసన మనదేశం చేరుతుంది. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన ఆనంద దాయక దేశాల జాబితాలో మనదేశం అన్నింటికన్నా చివరిన 136 దేశాలలో 126 వస్థానంలో ఉంది అంటే ఈ దేశంలోనే ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ●

# వ్యసనాలకు బానిసవుతున్న యువత

బుగ్గన మధుసూదనరెడ్డి

అతి చిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలు అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణాజ్ఞానం కోల్పోయి చెడు స్నేహాల బారినపడి ఇటు ధూమపానం, అటు మద్యపానం చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జననీజనకులకు పుట్టెడు దు:ఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళన, ఆవేదన కలిగించే విషయం. కాయకష్టం చేస్తూ తాము తిని తినగానక తమ పిల్లల ఉన్నత, ఉజ్వల భవిష్యత్తు కోసం వారికి చక్కటి విద్యాబుద్ధులు చెప్పించడం కోసం పైసా పైసా కూడబెట్టి వారి చేతికి అందిస్తే వారు ఆ పైసలతో సినిమా, షికార్లు అంటూ ఎడాపెడా ఖర్చు చేస్తూ వారి విద్యాభ్యాసాన్ని అటకెక్కించడం ఏమేరకు భావ్యమో ఒకసారి యువత విచక్షణాజ్ఞానంతో ఆలోచించాలి. అలాకాకుండా చదువు మీద ఏమాత్రం ధ్యాస పెట్టకుండా ఆడింది ఆటగా పాడింది పాటగా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూపోతే మాత్రం ఇటు మీ బంగారు భవిష్యత్తు, అటు మీ తల్లిదండ్రులు వారి మీద పెట్టుకున్న కోటి ఆశలు అడియాశలుగా మారి బూడిదలో పోసిన పన్నీరులా మిగిలిపోవడం తథ్యం. ఏది



ఏమైనా మద్యపానం, ధూమపానం అనే ఈ అత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక శనిలా పట్టిన చీడపురుగులు, రాబందుల్లా, పిశాచుల్లా పీక్కుతినే అతి క్రూరమైన స్వభావం వీటి సొంతం. అలాగే పొరపాటున, దురదృష్టవశాత్తు ఈ రెండు శాపగ్రస్తం, కుదిబండ వంటి వీటికి లొంగిపోతే యువత తమతోపాటు ఈ ఆరోగ్యకరమైన సమాజాన్ని సైతం భ్రష్టుపట్టించిన వారవుతారు. వీటి బారిన పడినవారు తమ జీవితంలో కోలుకోలేని దెబ్బతింటారు. కాబట్టి ఇప్పటికైనా నిద్రాణావస్థలో ఉన్న యువత అతి తొందరగా మేల్కొని, ఒళ్లుదగ్గర పెట్టుకొని కాస్తంత బాధ్యతతో మెలు గుతూ ఈ రెండు భయంకరమైన విష సర్పాల, క్రూర మృగాల వంటి ధూమపానం, మద్యపానం వంటి వాటికి ఆమడదూరంలో ఉండాలి. వీటికి దూరంగా ఉంటూ తమ విలువైన కెరీర్‌ను అభివృద్ధి చేసుకుంటే మాత్రం నేటి యువత అటు తమ జీవితాలను చక్కబెట్టుకోవడంతోపాటు ఇటు మున్ముందు ఈ దేశాన్ని, వారి తల్లిదండ్రులను సైతం ఉద్ధరించిన వారవుతారు. తోటి వారిని కూడా ఈ అలవాట్లకు దూరంగా ఉంచేలా ప్రయత్నించాలి. తోటి స్నేహితులు ఇలాంటి అలవాట్లకు గురి అయితే వాటి నుండి దూరంగా ఉంచేలా వారిని ప్రోత్సహించాలి. వారి ఉజ్వల భవిష్యత్ అత్యంత తేజోవంతంగా ఒక వెలుగు వెలుగుతుంది. అందుకు ఈ సభ్యసమాజం యావత్తు తీవ్ర కృషి సల్పాలి. ●

# కార్మిక చట్టంలో సవరణలు చేపట్టాలి

వి.యస్.బోస్

స్వాతంత్ర్యానికి ముందు వలస పాలనలో కనీస వేతనాలు, సమగ్ర చట్టంలేక యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా కార్మికుల శ్రమను దోచుకునేవారు. అనేక పోరాటాల తర్వాత భారత ప్రభుత్వం 1948లో కనీస వేతనాల చట్టాన్ని తెచ్చింది. ఈ చట్టం ఉద్దేశం చట్టంలో నిర్దేశించిన వేతనాల కన్నా తక్కువ చెల్లించడం నేరం. యాజమాన్యాలు చెల్లించగల శక్తిని బట్టి ఎక్కువ వేతనం చెల్లించితే ఎలాంటి అభ్యంతరం ఉండదు. ఈ చట్టం లక్ష్యం చాలాస్పష్టంగా ఉంది. ప్రతి కార్మికుడు తన కుటుంబ జీవనానికి అయ్యే ఖర్చులు, పిల్లల చదువులు, వైద్యం, వినోదం, పెళ్లిళ్లు, వృద్ధాప్య అవసరాలకు కావల్సిన డబ్బులు కార్మికుడికి వేతనం ద్వారా యాజమాన్యాలు చెల్లించాలి. అందువలన ఉత్తమ జీవన ప్రమాణాలు కల్పించగలిగిన ఉపాధి కలుగచేయడం ప్రభుత్వానికి రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలలో ఒకటి. అదేరకంగా యాజమాన్యాలు కార్మికులను తమ ప్రయోజనాల కొరకు శ్రమ దోపిడీ చేయకుండా నిరోధించడం ప్రభుత్వ బాధ్యత అని కూడా రాజ్యాంగం ప్రకటించింది. అందుకే కార్మికులకు సాంఘికన్యాయం కల్పించడానికి ఈ చట్టం తీసుకురావడం జరిగింది. ఈచట్టం అమలు కొరకు లేబర్ అధికారులను నియమించడం కూడా చట్టంలో చెప్పడం జరిగింది. కానీ కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం 29 కార్మిక చట్టాలతోపాటు కనీస వేతనాలచట్టాన్ని కూడా సమూలంగా ఎత్తివేసి వేతనాల పర్యవేక్షకులుగా ఉన్నలేబర్ అధికారులను తీసివేసింది. ప్రధాని చేసిన చట్టాలు ఇంకా మన రాష్ట్రంతోపాటుఅనేక రాష్ట్రాల్లో అమలు కాలేదు. ఒకవేళ ఈ చట్టాలు అమల్లోకి వస్తే వలస పాలనలో కార్మికులు అనుభవించిన బానిస వ్యవస్థను తలపించే కష్టాలను కార్మికులు చవిచూడవలసి వస్తుంది. గతంలో మూడు సంవత్సరాలకొకసారి కనీసవేతనాలు సవరించాలనే నిబంధన ఉన్నప్పటికీ దానిని ఐదు సంవత్సరాలకు పెంచారు. ఈ చట్ట ప్రకారం మన రాష్ట్రంలో గుర్తించబడ్డ 72 షెడ్యూల్ ఇండస్ట్రీలకు మాత్రమే కనీస వేతనాలు వర్తిస్తాయి. షెడ్యూల్‌లో లేని అనేక కొత్త పరిశ్రమలు, కార్ఖానాలు వచ్చినప్పటికీ అందులో పనిచేసే కార్మికులకు ఎలాంటి వేతనభద్రత లేదు. వారి పరిస్థితి దయనీయం. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి70 సంవత్సరాలు దాటినా కార్మికులకు డిఏతో కూడిన వేతనాలు చాలాచోట్ల లేవు. మన రాష్ట్రంలో కనీస వేతనాల పెంపుదలకు ఐదు సంవత్సరాల కాల పరిమితి పెట్టినా అమల్లో 12 సంవత్సరాలు దాటినప్పటికీ కనీస వేతనాల చట్టాల్లో ఎలాంటి మార్పులేదు. కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా 14 సంవత్సరాలకు తెలంగాణ ప్రభుత్వం ఐదు పరిశ్రమలకు సంబంధించి కనీసవేతనాలు సవరించింది. కానీ కొంత మంది పారిశ్రామికవేత్తలు అభ్యంతరాలు మూలంగా గజిట్‌లో ముద్రించి అమలు చేయకుండా నిలిపివేసింది. కనీస వేతన రంగంలో ఉన్న లక్షలమంది కార్మికులను ప్రభుత్వం లెక్కచేయకుండా పిడికెడు మంది పారిశ్రామికవేత్తల మాటలకు విలువ ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రమదోపిడీదారుల పక్షాన నిలబడింది అనేది స్పష్టమైంది. 5జిఓలకు ఈ గతి పడితే 72 షెడ్యూల్ ఇండస్ట్రీలో మిగిలిన వాటి పరిస్థితి అందులో పనిచేస్తున్న కార్మికుల గతి ఏమిటనేది కార్మిక వర్గం అర్థం చేసుకోవాలి. ఈ మొత్తం అస్తవ్యస్త వ్యవహారానికి ప్రభుత్వానిది బాధ్యతా కాదా? ఈ 14 సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేలు, ఎంపిలు మంత్రులు ఎన్నిసార్లు వేతనాలు పెంచుకున్నారో ఎంత పెంచుకున్నారో పరిశీలిస్తే వారి నైతికతను కార్మికులు ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. నిర్దిష్టమైన కనీస వేతనాలు లేక బాధపడుతుంటే ప్రభుత్వాలు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ స్కీం వర్కర్లు, పార్ట్‌టైం వర్కర్ లాంటి అనేక విధానాలు ప్రవేశపెట్టి కార్మికులకు భద్రతలేని ఉద్యోగం, తక్కువ వేతనాలు పొందే వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఇలాంటి కార్మికులు మన రాష్ట్రంలో సుమారు 2.5 లక్షల మంది దేశంలో కోట్లాది మంది ఒక అంచనా ప్రకారం ఉన్నారని తెలుస్తున్నది. 1970 కాంట్రాక్టు చట్టం ప్రకారం కూడా పర్మినెంట్ లక్షణాలు కలిగిన ఉద్యోగాల్లో కాంట్రాక్టు ఇతర పేర్లతో కార్మికులను నియమించడం నిషేధించబడింది. ఈ చట్టప్రకారం ఒక కార్మికుడు 240 రోజులు కాంట్రాక్టు విధానంలో పనిచేస్తే కచ్చితంగా పర్మినెంట్ చేయాలని చట్టం చెపుతుంది. కాంట్రాక్ట్ చట్టంలోని ఈ నిబంధనలు ఎక్కడా అమలు జరగడం లేదు. కార్మికులకు కనీస వేతనాలు సవరించకుండా, కాంట్రాక్టు విధానాన్ని విచ్చలవిడిగా అమలు చేస్తూ ప్రభుత్వాలురాజ్యాంగ స్ఫూర్తిని మంటకలిపి శ్రమదోపిడీకి పచ్చజెండా ఊపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 10వ పేకమిషన్ సిఫార్సుల ప్రకారం కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 19వేలు కనీస వేతనం చెల్లించాలని, ప్రతి సంవత్సరం 10శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని, మూడు సంవత్సరాల తర్వాత పై గ్రేడ్‌కు ప్రమోషన్ ఇవ్వాలని సిఫార్సు చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ కార్మికులకు పే కమిషన్ సిఫార్సులు అమలు చేసి కాంట్రాక్టు కార్మికులకు మొండిచేయి చూపించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను ఉపేక్షిస్తూ 2016లో సుప్రీంకోర్టు చెప్పినట్లు 1976చట్టం ప్రకారం సమానపనికి సమాన వేతనం చెల్లించకుండా కమిటీలు ఇచ్చినటు వంటి సిఫార్సులు అమలు చేయకుండా న్యాయబద్ధమైన కనీస వేతనాలు పెంచకుండా కార్మికుల శ్రమను విశృంఖలంగా ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటూ అటు పారిశ్రామికవేత్తలు దోచుకోవడానికి అవకాశాలు సృష్టించారు. దోచుకోవడానికి కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ లాంటి విధానాలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టివాటి అమలు కొరకు కార్మికులను నియమించుకున్నారు. వారికిపెట్టిన పేరు స్కీం వర్కర్లు. వారికి చెల్లించే వేతనం పేరు గౌరవ వేతనం. ఇది ప్రస్తుత కాలంలో ప్రజాప్రతినిధులు లక్షల జీతాలు తీసుకుంటూ వీరికి వేలల్లో జీతాలు చెల్లించడం హాస్యాస్పదం, అమానుషం. వీరందరు న్యాయమైన వేతనాల కోసం, పర్మినెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తూ రిటైర్మెంట్ దశకు చేరుకుంటున్నారు. రిటైర్మెంట్ అయిన స్కీం వర్కర్లకు1972 గ్రాట్యుటీ చట్టం ప్రకారం ఎలాంటి గ్రాట్యుటీ, పెన్షన్ లేకుండా ఉట్టి చేతులతో కన్నీళ్లతో ఇంటికి చేరవల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో ప్రజాసేవ చేస్తామని ముందుకు వచ్చిన రాజకీయ నాయకులు అప్పలంగా పెన్షన్ పొందుతున్నారు. ప్రజాసేవ పేరుతో రాజకీయాలు చేస్తున్న వారికి జీవనం కోసం స్కీం వర్కర్‌గా పనిచేస్తున్న వారికి ఉన్న వ్యత్యాసం పరిశీలిస్తే ఏ మానవ సమాజంలోనూ ఇలాంటి పరిస్థితులు ఉండవనేది వాస్తవం. ఇలాంటి పరిస్థితులకు కారణమైన రాజకీయ వ్యవస్థను చూస్తుంటే ఇది ప్రజాస్వామ్యమా లేక రాచరికమా అనే అనుమానం ప్రజలకు కలుగకమానదు. ఎన్నికల సమయంలో కాంట్రాక్టు విధానం రద్దు చేస్తామన్న ప్రభుత్వాలు రద్దు చేయకపోగా కొత్త నియామకాలు కూడా కాంట్రాక్టు పద్ధతిలో నియమించడం దురదృష్టకరం. నైపుణ్యం లేని కార్మికుల నుండి అతి నైపుణ్యం కలిగిన కార్మికుని వరకు ఇంజినీర్, డాక్టర్, టీచర్, ప్రొఫెసర్ అనే తేడా లేకుండా విద్య, వైద్యం, సేవా, ఉత్పత్తి లాంటి అన్ని రంగాలు అన్ని చోట్ల కాంట్రాక్టు విధానం దర్శనమిస్తూ తనవికృత రూపాన్ని ప్రదర్శిస్తూ సభ్య సమాజాన్ని ప్రశ్నిస్తున్నాయి. కార్మికులు ఎన్ని పోరాటాలు చేసినా వేతనాల్లో న్యాయమైన పెంపుదల పొందడం లేదు. వారు సృష్టించిన సమాజ సంపదలో సరైన వాటా పొందలేకపోతున్నారు. ప్రభుత్వాలు దోపిడీ విధానాలను విడనాడి సంక్షేమ విధానాలను అమలు చేయాలి. లేకపోతే ప్రభుత్వాలను మార్చవల్సిన సమయం ఆసన్నమైందని అర్థం చేసుకోవాలి. ●

## చంద్రబాబు త్వరగా విడుదల కావాలి

**- సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు.. 101 టెంకాయల సమర్పణ**


గుడిలో పూజలు నిర్వహిస్తున్న టిడిపినేతలు

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

నియోజకవర్గం కేంద్రంలో సాయిబాబా ఆలయంలో రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న మన టీడీపీ అధినేత నారా


టెంకాయలను కొడుతున్న టీడీపీ నాయకులు

చంద్రబాబు నాయుడికి ఎలాంటి ఆపదని అనారోగ్యంని కలుగకుండా త్వరగా నిర్దోషిగా మచ్చలేని వ్యక్తిగా బయటికి రావాలని మాజీ ఎమ్మెల్యే ఉన్నం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున, ఉన్నం మారుతిచౌదరి ఆధ్వర్యంలో టీడీప ఈనాయకులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి రమేష్, రాష్ట్ర మాజీ కురుబ కార్పోరేషన్‌డైరెక్టర్ డికె రామాంజినేయులు, మాజీ మండల కన్వీనర్ దండ వెంకటేషులు, గోళ్ల సర్పంచు బొజ్జన్న, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మాజీ కౌన్సిల్ కృష్ణమోహన్, మాజీ కౌన్సిలర్ గోరక నారాయణ, మల్లిపల్లి నారాయణ, పట్టణ మాజీప్రధానకార్యదర్శి ఒంటిమిద్ది తలారిసత్తి, గద్దం రామాంజినేయులు, అక్కమ్మగార్ల మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గోర్ల గోవిందరాజులు, మాజీ ఎంపిపి చిత్తప్ప, ములకనూరు కృష్ణ, మంజునాథ్‌రెడ్డి, సునీల్, మాజీ డీలర్ ఇటుకల రామాంజినేయులు, చెర్లోపల్లి వన్నూరుస్వామి, గోపాల్, సన్నయ్య, కొండయ్యచౌదరి, గోపాల్, సత్తి, గోపి, బడప్ప, 14వ వార్డు బేల్దారి రామాంజినేయులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మాన సభ



స్వాన్స్ క్లబ్ వారు మెమెంటోను అందజేస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం స్వాన్స్ క్లబ్ అధ్యక్షులు ఈశ్వరప్ప, వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులు చెన్నబసుకు, ఉత్తమ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డికి స్వాన్స్ క్లబ్ వారు ఘనంగా పూలమాలలతో సత్కరించి మెమెంటోను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎన్నో సేవలు చేసి ఈ అవార్డు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, విఠల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తగరకుంటలో జెజెయం పనులు వేగవంతం


జెసిబితో పైప్‌లైన్ తీస్తున్న దృశ్యం

**కనగానపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

మండలంలోని తగరకుంట గ్రామంలో గురువారం 13 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ పనులను స్థానిక ఎంపిటిసి యన్.కృష్ణారెడ్డి, గ్రామ పంచాయితీ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ జెసిబికి పూజలు చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు రోజుల్లో పైప్‌లైన్ పనులు పూర్తి చేసి కుళాయిలు ఏర్పాటు చేసి ఇంటింటికీ తాగునీరు అందిస్తామని వారు తెలిపారు.

## సర్పంచు తేనేటి విందులో జిల్లా తేదేపా నాయకులు


తేనేటి విందులో టిడిపి నాయకులు

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో దురదకుంట గ్రామ సర్పంచు గరికపాటి అరుణ సురేష్ స్వగృహంలో తేదేపా నాయకులకు తేనేటి విందు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధితోపాటు టిడిపి యువనేత ఉన్నం మారుతి చౌదరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ దండా వెంకటేషులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌శ్రీనివాసరెడ్డి, అక్కమ్మగార్ల మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గోర్ల గోవిందరాజులు, పాలబండ్ల రామన్న తదితరులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసన


కరపత్రాలను ప్రజలకు అందజేస్తున్న టీడీపీ నాయకులు

**రామగిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్‌కు నిరసనగా, రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలంలోని నసనకోట పంచాయితీలో అక్రమ అరెస్టును గురించి ప్రతి ఇంటింటా వివరిస్తూ కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు లింగన్న ఆధ్వర్యంలో ఎంపిటిసి శ్రీనివాసులు తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్‌నాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్ డి.పోతన్న, గురు స్వామి, కుంటిమద్ది ముత్యాలు, ధర్మవరం ముత్యాలు, రామలింగ, చాకల రోగప్ప, మిషన్ రామాంజి, గరకముత్యాలు, కురుబ వినయ్ మాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాంసపు దుకాణాలు మూసివేత


మాంసం దుకాణాలను మూసివేస్తున్న పోలీసులు

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మాంసపు దుకాణాలను గురువారం మున్సిపల్, పోలీసు అధికారులు మూసివేయించారు. పట్టణంలోని రహమత్‌పురం తదితర ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మాంసం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు మున్సిపల్, పోలీసు అధికారులు ఉమ్మడిగా దాడులు నిర్వహించి దుకాణాలను మూసివేయించారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగితే చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్ హెచ్చరించారు.

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు


భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**హిందూపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవవీరుడు భగత్‌సింగ్ జయంతి వేడుకలను గురువారం హిందూపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మహాత్మాగాంధీ మున్సిపల్‌హైస్కూల్ వద్ద వున్న భగత్ సింగ్ విగ్రహానికి చారిటబుల్‌ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ భగత్‌సింగ్ అతి చిన్నవయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన నాయకుడని ఆయన ఆశయాలు నెరవేర్చే విధంగా యువత ముందుకు సాగాలని భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సుభాష్, గాంధీ, శ్రీరాములు, అనిల్, నవీన్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహం ఏర్పాటుకు సంస్థతో ఒప్పందం


నగదు అందచేస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రసిద్ధి శ్రీసూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో దాత వైసి చంద్రశేఖర్ సహకారంతో ఏర్పాటు చేయనున్న 33 అడుగుల శ్రీఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటుకు గురువారం ప్రముఖ శిల్పి నిర్మాణ సంస్థ గౌతం గుడిగార్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు 5 లక్షల రూపాయలను దాత వైసి చంద్రశేఖర్ సంస్థ యజమానికి అడ్వాన్స్‌గా చెల్లించారు. విగ్రహ నమూనాలను రూపొందించి పరిశీలన అనంతరం నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చంద్రశేఖర్ తెలిపారు. స్వామివారి ఏకశిల విగ్రహంనిర్మాణం చేపట్టేసంస్థ ఇప్పటికే అయోధ్య, మంత్రాలయంలో 108 అడుగుల శ్రీరాముని విగ్రహాలను నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో చారుకీర్తి, రాయల్‌గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి గర్జనకు తరలిరండి


సమావేశమైన వాల్మీకి నాయకులు

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

అక్టోబర్ 8న అన్నమయ్య జిల్లా అంగళ్లు వద్ద నిర్వహించే వాల్మీకి గర్జన మహాసభకు వాల్మీకులు పెద్దసంఖ్యలో తరలిరావాలని వాల్మీకి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం హిందూపురం పట్టణంలోని వాల్మీకి సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాల్మీకి బిడ్డల వైద్య, విద్య, స్వేచ్ఛ సమానత్వ సాతంత్ర్య రాజకీయ సమాన సాంస్కృతి అభివృద్ధి కోసం తలపెట్టిన మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో మహేష్‌కుమార్, జైసింహా, గంగరాజు, దినేష్, వాల్మీకి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంత పద్మనాభస్వామి ఆలయంలో పుష్పయాగం


పుష్పాలంకరణలో స్వామివారు

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

అనంత చతుర్దశి పురస్కరించుకుని గురువారం హిందూపురం పట్టణంలోని లేపాక్షి రోడ్డులో వెలసిన శ్రీఅనంతపద్మనాభస్వామి ఆలయంలో పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పుష్పయాగం నిర్వహించారు. పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## వైభవంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**అమరాపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ముస్లిం సోదరులు గురువారం వైభవంగా మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకోని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా మసీదుల నుండి పట్టణంలో శ్యాంతి ర్యాలీని నిర్వహించారు. అనంతరం రెండు మసీదుల యందు ముతవల్లిలు మహమ్మద్ ప్రవక్త బోధనలను మత పెద్దల సమక్షంలో వినిపించారు. అనంతరం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా హిందూ సోదరులు, ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం


కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్న దృశ్యం

**కంబదూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

కంబదూరు సెబ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒబుగానిపల్లి జలేడు రోడ్డు సమీపంలో రవి, వన్నూరుస్వామి అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం ద్వారా కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడినట్లు సెబ్ సిఐ మోహిద్దీన్ భాషా మీడియాకు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ నిందుతుల వద్ద నుంచి 576 కర్ణాటక మద్యం ప్యాకెట్లను మరియు ఒక ద్వీచక్ర వాహనాన్ని స్వాదీనం చేసుకోని వారి పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## కేజిబివీ నందు నా భూమి నా దేశం కార్యక్రమం


ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయు బృందం

**అమరాపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

ప్రభుత్వం ఆదేశాల మేరకు అమరాపురం కేజీబీవీ పాఠశాల యందు నా భూమి నా దేశం కార్యక్రమాన్ని కేజీబీవీ ఎస్ఓ లతశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాల ఆవరణము నందు దేశ నాయకుల చిత్ర పటాలు, జాతీయ జెండాలను పట్టుకోని నాభూమి నాదేశం కార్యక్రమంనినాధంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఓతో పాటు ఎంఈఓ సమక్షంలో కేజీబీవీ ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది విద్యార్థుల సమక్షంలో సేకరించిన మట్టిని కళశాలతో నింపి కార్యక్రమాన్ని జరుపుకున్నారు. అనంతరం నా భూమి నా దేశం కార్యక్రమ ఉద్దేశాన్ని ఉపాధ్యాయులు వివరించారు.


## జిపిఎస్ ప్రతులు తగుల బెట్టిన ఎపిటిఎఫ్ నాయకులు


జిపిఎస్ జీవో ప్రతులను తగుల బెడుతున్న దృశ్యం

**పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

జిపిఎస్‌కు వ్యతిరేకంగా ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో జిపిఎస్ జి.వో. ప్రతులను ఎపిటిఎఫ్, ఎపిఎన్‌జిఓ నాయకులు తగుల బెట్టి నిరసన వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం హనుమాన్ కూడలిలో సదరు జీవో ప్రతులను వారు దగ్ధం చేసి నిరసన వ్యక్తంచేశారు. సిపిఎస్, జిపిఎస్ విధాలను ఉద్యోగులందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం బలవంతంగా అమలు చేయడం దారుణమన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు నిరసనలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్ర, ఎపిఎన్‌జిఓ నాయకులు లింగారామ్మోహన్, కె.హరిప్రసాద్, రాజశేఖర్, సాయి శివ, రామకృష్ణ, వెంకటనాయుడు, బాబయ్య, సుధాకర్, శివయ్య, రమేష్, వెంకట నాయుడు, వెంకటరమణ నాయక్, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

## 33 కెవి విద్యుత్ వైరు తెగిపడి 7 గంటల విద్యుత్ అంతరాయం


33కెవి విద్యుత్ కేబుల్‌కు మరమ్మత్తు చేస్తున్న విద్యుత్ సిబ్బంది దృశ్యం

**కొత్తచెరువు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువు సమీపంలో 33 కెవి విద్యుత్ వైరు తెగిపడడంతో మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. వెంటనే విద్యుత్ అధికారులు ఎడి శరవనన్, ఎఇ వెంకటేష్ నాయక్ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్ళి టన్నల్ సమీపంలో 33 కెవి కేబుల్ తెగిపడి ఉండడాన్ని గమనించారు. దీంతో విద్యుత్ అధికారులు యుద్ధప్రాతిపదిక మరమ్మత్తులు నిర్వహించి రాత్రి 8 గంటలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కాగా కొంత సమయం మేర కనుముక్కల విద్యుత్ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరాను వినయోగించుకున్నట్లు ఎఇ వెంకటేష్ నాయక్ తెలిపారు.

## సాయిసన్నిధిలో గిరిప్రదక్షిణం


సత్యసాయి గిరి ప్రదక్షిణ దృశ్యం

**పుట్టపర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

భగవాన్ సత్యసాయి బాబా సన్నిధిలో గిరి ప్రదక్షిణ ఉత్సవం ఘనంగా జరిగింది. ప్రతి పౌర్ణమి నాడు నిర్వహించే ఈ గిరి ప్రదక్షిణ గురువారం సాయి భక్తులు సత్యసాయి బాబా చిత్రపటాన్ని రథంపై ఊరేగిస్తూ ప్రశాంతి నిలయం గణేష్‌గేటు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యసాయి విద్యాగిరి, గోకులం, ఎనుములపల్లి గణేష్ సర్కిల్, ప్రశాంతి పెట్రోస్టేషన్, కమ్మవారిపల్లి, చింతతోపు, పెద్దబజార్, శివాలయం వీధి, హనుమాన్ సర్కిల్, గోపురం వీధి మీదుగా 7 కిలో మీటర్ల మేర ఎద్దుల కొండ గిరులను తిరుగుతూ, గిరిప్రదక్షిణ ఉత్సవం ప్రశాంతి నిలయం ముంగిట మహామంగళహారతితో ముగిసింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని బాబా కృపకు పాత్రులయ్యారు.

## శాస్త్రోక్తంగా శ్రీ నెట్టికంటునికి తిరుమంజనం, మన్యుసూక్తహోమము


హోమము నిర్వహణతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం.

**గుంతకల్లు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవాలయంలో ఆలయ అధికారుల పర్యవేక్షణలో గురువారం శ్రీ స్వామివారి జన్మనక్షత్రం పూర్వాభాద్రా నక్షత్రంను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, తిరుమంజనం (అభిషేకాలు), మన్యుసూక్త హోమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ యాగశాలలో ఆలయ వేదపండితులు రామకృష్ణావధాని ఆధ్వర్యంలో ఆగమ వేదపాఠశాల అధ్యాపకుడు పాకల సాయికుమార్‌తో పాటు విధ్యార్థులు, ఆలయ అర్చక బృందం సంయుక్తంగా శ్రీస్వామివారి ఉత్సవమూర్తులకు గంధం, పంచామృతాభిషేకాలతో పాటు మన్యుసూక్తహోమము శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కమీషనర్ గారూ...!**

## ఇదేనా పట్టణ అభివృద్ధితో కూడిన ప్రజాసమస్యల పరిష్కారం...?

**- ఆసుపత్రి వద్ద సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ నిర్వహణపై ఎందుకు మమకారం...? ప్రజావ్యతిరేకతపై ఎందుకు కారం...?**
**- రహదారులలో పాదచారుల హక్కుల సౌకర్యాలను కల్పించండి...!!- ఓ నియంత పాలనగా మున్సిపల్ చట్టాల అతిక్రమణ తీరు సరికాదు...!!!- పట్టణ ప్రధాన రహదారి జనసంచారంలో మరుగుదొడ్ల నిర్మాణం తగునా....!!!!**


ప్రజావ్యతిరేకత ఉన్న సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను సమీక్షుస్తున్న ఆర్‌డిఓతో పాటు మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున.

**గుంతకల్లు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

గుంతకల్లు పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వాసుపత్రి వద్ద సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ నిర్వహణపై ఎందుకు మమకారం...? ప్రజావ్యతిరేకత నిర్ణయాలపై ఎందుకు కారం...? అన్న ఆరోపణలు ప్రస్తుతం పట్టణవాసుల దౌర్భాగ్యానికి ప్రతీకగా మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున విధి నిర్వహణ


సులబ్ కాంప్లెక్స్ నిర్మాణంను వ్యతిరేకిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బంది.

భాధ్యతలు పట్టణంలో పలువిమర్శలకు తావిస్తుండటం గమనార్హం. ఆయన గుంతకల్లు పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనుల నిర్వహణలో భాగంగా పాతగుంతకల్లు బీరప్పగుడి కూడలి నుండి రైల్వేస్టేషన్ పరిధి వరకు ఇతర ప్రాంతాల నుండి వందలాదిగా యాత్రీకులుగా ప్రయాణాలు సాగిస్తూ బస్‌స్టేషన్‌కు అటు ఇటు చేరుకునే మార్గంలో మరుగుదొడ్డి, మూత్రశాలలు లేమి కారణంగా ప్రస్తుతమైన పాలకులు దృష్టి పెట్టి వాటి నిర్మాణ నిర్వహణ ఏర్పాట్లును స్వాగతించాల్సిందే. కాని వారు ప్రజలకు మరింత జఠిల సమస్యగా ప్రధాన రహదారిలో జనసంచారం మెండుగా ఉన్న ప్రాంతంలో సులభ్‌కాంప్లెక్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడుతూ పనులను చేపట్టడం పలు విమర్శలకు తావిస్తోంది. సదరు ప్రాంతంలో స్థానికులతో పాటు ఇతర గ్రామీణ ప్రాంతవాసులు అనారోగ్య పరిస్థితులలో జబ్బులను నయం చేసుకోవడానికి ప్రభుత్వ ఆసుపత్రి కేంద్ర బిందువు. అటువంటి ప్రభుత్వ ఆసుపత్రి భవనం ప్రహరీగోడకు ఆసుకుని సులబ్ కాంప్లెక్స నిర్మాణ నిర్వహణ ఏర్పాట్లుపై ఆసుపత్రి వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బందితో పాటు స్థానికంగా ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇదిలా ఉండగా సదరు ప్రాంతం రోడ్డు విశాలం కొరకు గతంలో అధికారులు కొంత వెసలుబాటుగా స్థలంను ధారాదత్తం చేయగా కొంతమేర రోడ్డు వెడెల్పు చర్యలకు కారణం కాగా, ప్రధానంగా ప్రస్తుతం సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ నిర్వహణ పట్ల స్థానికంగా వ్యతిరేకత లేకపోగా సదరు ప్రాంతంలో ప్రధాన రహదారిలో ఆసుపత్రి సమీపంలోనే ఏర్పాటుకు మున్సిపల్ కమీషనర్ చూపుతున్న శ్రద్ధ పట్ల ఓ నియంతధోరణిలో స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరింపులతో తన విధులను దుర్వినియోగం చేయడం ఎంతవరకు సమంజసమో ఆయన విజ్ఞతకే తెలియాలంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యాధికారి పట్ల కూడా ప్రజల సమక్ష్యంలో మీ ఇంటిలో మరుగుదొడ్లు లేవా అంటూనే " నా ఇష్టం ఇక్కడనే కట్టేది... నువ్వేమి చేసుకుంటావో చేసుకో... కోర్టుకు వెళతావా వెళ్ల " అంటూ గద్దించిన వైనం పట్ల సాటి ఉద్యోగి పట్ల అందులోను ఇరువురు గెజిటెడ్ ఆఫీసర్లు అన్న విషయంను విస్మరింపుగా ఓ నియంత ధోరణిలో సంభాషణ జరిగిన తీరుపై ప్రజలు విస్మయం చెంది మరుగుదొడ్లు ఇంటిలో ఓ మారుమూలగా కట్టుకుంటారే కాని ఎవరైనా ఇంటి మధ్యలో నట్టింట కట్టుకుంటారా అంటూ కమీషనర్ తీరు భాధ్యతారాహిత్యంకు నిదర్శనమని బాహటంగా విమర్శిస్తుండటం కొసమెరుపు. మున్సిపల్ రాజ్యాంగంలో రహదారి ప్రక్కనే ఖాళీ స్థలాల సేకరణతో ఓ మూలగా మరుగుదొడ్లు నిర్మాణం చేనట్టాలన్న నిభంధనలు పాటించక మున్సిపల్ చట్టాల ఉల్లంఘన తీరులో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ నిర్వహణ చేపట్టడం అందులోను ప్రభుత్వాసుపత్రి వద్దనే కట్టాలనుకోవడం తగదని, పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కాగా సదరు సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ నిర్వహణలో తన మున్సిపల్ కార్యాలయం పరిధిలో గల పాత భవనం ముందు గల ప్రహరిగోడ తొలగించి విశాలంగా ఉన్న ఖాళీ స్థలం ఏర్పాటుతో కట్టుకోవచ్చుని, అలాగే పాతబస్టాండ్ ప్రాంతంలోని పలు కూడళ్లుగా ఉన్న మురుగుకాలువలపై కబ్జాలుగా ఇతరులు బాడుగలు వసూలు చేసుకుంటున్న వైనంపై కొరడా ఝుళిపించి ఓ మూలన ఏర్పాట్లుకు సన్నాహాలను విస్మరించడ ం ఆయనకు తగదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఏదిఏమైనా రహదారులు విశాలంగా లేమితో పాటు పాదచారుల హక్కులుగా ఉన్న ఫుట్‌పాత్ నిర్మాణాల లేమి వివిద వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ప్రధాన రహదారిలోని సమీపంలో ఓ మారుమూల ప్రాంతం ఎంపికతో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ నిర్వహణ ఏర్పాటుకు సన్నాహాలు చేయడం శ్రేయస్కరమని, ఏకపక్ష నిర్ణయాలుతో మున్సిపల్ చట్ట నిభంధనల ఉల్లంఘనగా అసౌకర్యాలతో ప్రజల ఆరోగ్యాల పాలిట శాపంగా సులబ్ కాంపెక్స్ నిర్మాణ నిర్వహణ చర్యలు తీసుకోవడం కమీషనర్ గారూ... " ఇదేనా అభివృద్ధితో కూడిన ప్రజాసమస్యల పరిష్కారం " అంటూ ప్రజలు ప్రశ్నిస్తుండటం గమనార్హం.

## స్వామినాథన్ మృతి దేశానికి తీరని లోటు


**అమరాపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

భారత హరాత విప్లవ పితామహుడు స్వామినాథన్ మృతి తీరనిలోటని మండల యువరైతు సంఘం నాయకుడు నాగోనిపల్లి మంజునాథ్ అవేధన వ్యక్తం చేశారు. భారత ఆహార అభివృద్ధిలో స్వయం సమృద్ధి సాధింయేదుకు స్వామినాథన్ ఎనలేని కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఆహార కోరతను ఎదుర్కోవడానికి మేలైన వరి వంగడాలను సృష్టించి అధిక దిగుబడినిచ్చే వరి పరికరాలను అభివృద్ధి చేయడంలో స్వామినాథన్ కీలక పాత్రపోషించారు. పద్మశ్రీ, పద్మ విభూషన్‌వంటి ఎన్నో పురస్కారాలను ఆయన అందుకున్నారని ఆయన మృతి భారతదేశానికి తీరని లోటు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని రైతులు ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

06ATP27_06ATP27.qxd 28-09-2023 PM 10:23 Page 1



## ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు



జాషువా చిత్రపటానికి నివాళులుర్పిస్తున్న బహుజన చైతన్య వేదిక సభ్యులు

**పెనుకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

పద్మభూషణ్ గుర్రం జాషువా జయంతి వేడుకలు బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే తరువాత ఆ నాటి సమాజంలో ఉన్న అసమానతలు గురించి రచనలు, పద్యాలు చైతన్య పరిచిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. సమాజంలో కులాల మధ్య ఉన్న అంతరాలను దూరం చేయడానికి ఎంతో కృషి చేశారని కొనియాడార. గబ్బిలం, పిరదౌసి కావ్యాలు ఆ నాటి సమాజంలోని స్థితిగతులు వివరించార న్నారు. మహ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ముస్లిం సోదరాలకు ప్రవక్త జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవికుమార్; రామకృష్ణ, కదిరప్ప, నరసింహులు, రామాంజినేయులు, ఆంద్రూస్, మారుతి, నారాయణ, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచిన వైసీపీ ప్రభుత్వం

**- టిడిపి ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు**



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**శెట్టూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

వైసీపీప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచిందని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు విమర్శించారు. గురువారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేస్తూ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ, అక్రమ అరెస్టుపై కూడా ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. మండల కేంద్రంలో ఆంజినేయస్వామి దేవాలయంలో 101 టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలకు బాటలు వేసి దిశా నిర్దేశం కలిగిన వ్యక్తి ఒకే ఒక్కరు చంద్రబాబునాయుడు మాత్రమే అన్నారు. సైనికులమై టీడీపీ విజయానికి అహర్నిశలు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే శ్రీ క్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ది సంస్థ ముఖ్య ఉద్దేశ్యం



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న దృశ్యం

**పావగడ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

నేటి సమాజంలో మహిళలు ఆర్థికంగాఎ దగాలన్నదే శ్రీ క్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ది సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని డైరెక్టర్ దినేష్ పేర్కొన్నారు. గురువారం తిరుమణిలో మారుతి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన



సామూహిక వరమహాలక్ష్మి పూజలో పాల్గొన్న మహిళలు

సామూహిక వరలక్ష్మి పూజ, ధార్మిక సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ది యోజన ద్వారా తాలూకాలో 3030 మహిళా సంఘాలు ఉన్నాయని దాదాపు 32,000 మంది ఆర్థికంగా మహిళలు లబ్ది పొందుతున్నట్లు తెలిపారు. 118 మందికి నెలవారి పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక 120 మంది వికలాంగులకు వీల్ చైర్లను కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. 115 మంది విద్యార్థులకు నెలకు వెయ్యి రూపాయల వరకు స్కాలర్‌షిప్‌లను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. పురాతన దేవస్థానాల అభివృద్ధికి కోటి 85 లక్షల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. 90 లక్షల రూపాయలు భవనాల నిర్మాణాలకు కేటాయించామన్నారు. అంతేకాక తాలూకాలో త్రాగునీటి వ్యవస్థను కూడా కల్పించామని తెలిపారు. తాలూకా అభివృద్ధి కోసం ఇంకా అనేక పథకాలను ప్రవేశ పెట్టామన్నారు. అన్ని సామాజిక వర్గాల మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే తమ సంస్థ ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. సామూహిక వర మహాలక్ష్మి పూజలో అందరూ పాల్గొని ధార్మికతను పెంపొందించుకోవాలన్నారు. శాంతి సౌభ్రాతృత్వం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమణి గ్రామ పంచాయితీ ప్రెసిడెంట్ లోకేష్‌చౌదరి, సుబ్బయ్యస్వామి, యోజన అధికారి హెచ్.మహేష్, మారుతి కళ్యాణమండం ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, జిల్లా జనజాగృతి వేదిక మెంబర్ రాజగోపాల్, హరీష్‌కుమార్, గ్రామ పంచాయితీ మెంబర్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దాదాపు 500 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నిమజ్జనం

**అగళి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అగళిలో గణపతి నిమజ్జనం గురువారం ఘనంగా జరిగింది. స్వామిని వివిధ రకాల పూలతో విద్యుత్‌దీపాలతో అలంకరించడంతోపాటు భక్తులు, మహిళలు, యువత అంతా స్వామి పూజల్లో పాల్గొన్నారు. యువత దేవునిపై పాటలు పాడుతూ నుదుటిపై తిలకం ధరించి నృత్యం చేస్తున్న దృశ్యం చూపరులను ఆకట్టుకుంది. మహా మంగళ హారతి అనంతరం ఆలయ మండలి వారు భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. గణపతి పప్ప మోరియా అంటూ కేరింతలు కొట్టారు. అనంతరం నిమజ్జనం చేశారు.



గణపతిని ఊరేగిస్తున్న దృశ్యం

# చంద్రబాబు కోసం మైనార్టీ నాయకుడు పాదయాత్ర

**- పెనుకొండకు చేరిన జకీవుల్లా పాదయాత్ర - బాబయ్య స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు**

**- జగన్‌రెడ్డి అరాచకం పరాకాష్టకు చేరింది - తేదేపా నాయకులు సవిత, జకీవుల్లా..**







మాట్లాడుతున్న జకీవుల్లా, సవిత ,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

**పెనుకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ మైనార్టీ నాయకుడు జకీవుల్లా అనంతపురం నుంచి పెనుకొండకు పాదయాత్ర చేపట్టారు. గురువారం పాదయాత్ర పెనుకొండకు చేరుకుంది. సోమవారం అనంతపురంలో ప్రారంభమైన యాత్ర నాలుగు రోజులపాటు సాగింది. అనంతపురం పాతూరు మాసూంబి దర్గా నుంచి పెనుకొండ బాబయ్య దర్గా వరకు పాదయాత్ర నిర్వహించారు. తెలుగుదేశం మైనార్టీ నాయకులు జకీవుల్లా పాదయాత్ర పెనుకొండకు చేరుకోగానే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాక కార్యదర్శి సవిత సాదర ఆహ్వానం పలికారు. అనంతరం తన కార్యాలయంలో పాదయాత్రలో పాల్గొన్న రాష్ట్ర కాపు కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్, టీడీపీ నగర మాజీ అధ్యక్షులు బోయ కృష్ణకుమార్, మైనార్టీ నాయకులు ఫిరోజ్ అహ్మద్, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మోహన్‌కుమార్, నాగభూషణగౌడ్, లక్ష్మినాయుడమ్మ తదితరులను దుశ్శాలువాలతో ఆమె సన్మానించారు. ఈ సందర్భంగా జక్కీవుల్లా మాట్లాడుతూ.. జగన్ 16 నెలలు జైలు జీవితం గడిపాడని అందరినీ జైల్లో పెట్టాలని దురుద్దేశ్యంతోనే చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపారన్నారు. జగన్ ఎన్నిక కుట్రలు కుతంత్రాలు పన్నిన చంద్రబాబునాయుడు కడిగిన ఆణిముత్యంలో బయటికి వస్తారన్నారు. రాబోవు కాలంలో జగన్‌రెడ్డి జీవిత కాలం పాటు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. సవిత మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో వైసీపీ కనుమరుగు అవ్వడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. చంద్రబాబునాయుడు రిమాండ్‌రద్దు కావాలని పాదయాత్ర చేయడం అభినందనీయమన్నారు. చంద్రబాబు అరెస్టుతో జగన్‌రెడ్డి రాజకీయ పరాకాష్టకు చేరిందని, ఈ అరాచకం అధఃకమైతే తిరుగుబాటు తీవ్రమవుతుందన్నారు. జగన్ పెట్టిన అక్రమ కేసులతో ప్రజా చైతన్యం మొదలైందని ఆమె ధ్వజమెత్తారు. అనంతరం ఎన్టీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి పెద్దఎత్తున నిరసన తెలిపారు. బాబయ్య స్వామి దర్గా వరకు ర్యాలీగా వెళ్లారు. దర్గాలో ప్రత్యేక పూజ నిర్వహించారు. కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా పెనుకొండ బాబయ్యస్వామి దర్గాలో జకీవుల్లాకు సంఘీభావం తెలిపిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రదండు ప్రకాష్‌నాయుడు, వెంకటేశ్వరరావు, గుట్టూరు సూర్యనారాయణ, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాధవ నాయుడు, రమణమ్మ, త్రివేంద్ర దాదు, బాబుల్‌రెడ్డి, చెక్క నాగేంద్ర, మణికంఠబాబు, డిష్‌ప్రకాష్ జయరాం నాయక్, మాధవ్‌యాదవ్, కేశవరాయల్, ఇస్మాయిల్, జేమున్నీ బి, ఉమాదేవి, మాజీ ఉపసర్పంచు టివి టవర్ రామాంజి, టివి టవర్ శేఖర్, పెద్దన్న, తిరుపాలు, దాదాపీర్, భాస్కర్, అస్లాం, వరుణ్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుతోనే జగన్ ప్రభుత్వ పతనం మొదలైంది..!

**- 16వ రోజు రిలే నిరాహార దీక్షల్లో తెలుగుదేశం పార్టీ ఈడిగ గౌడ నాయకులు**





పట్టణంలో కల్లు ముంతలతో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

చంద్రబాబు నాయుడు అరెస్టుతోనే జగన్ ప్రభుత్వ పతనం ప్రారంభమైందని తెలుగుదేశం పార్టీ ఈడిగ గౌడ నాయకులు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" అన్న నినాదంతో నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం 16వ రోజు ఈడిగ గౌడ నాయకుల ఆధ్వర్యంలో కొనసాగాయి. నల్ల కండువాలు వేసుకొని కల్లు ముంతలతో రిలే దీక్షల్లో పాల్గొన్న నాయకులు మధ్యాన్నం పట్టణ ప్రధాన వీధుల్లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఈడిగ గౌడనాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కులవృత్తిదారులకు ఎన్నో ప్రోత్సాహకాలు అందించి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధికి బాటలు వేశారన్నారు. 42 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎలాంటి మచ్చలేని నాయకుడైన నారా చంద్రబాబుకు అవినీతి మరకలు అంటించాలని జగన్ ప్రభుత్వం కుట్రలుచేసి జైలుకు పంపిందన్నారు. తాను 16 నెలలు జైలులో ఉండివచ్చి బెయిల్‌పై తిరుగుతున్నాను కనుక చంద్రబాబును కూడా ఎలాగైనా జైలులో పెట్టాలని నిరాధారమైన నిందలు మోపి అరెస్టు చేయించాడని ఇందుకు ఆయన భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఈడిగ గౌడ్ నాయకులు గోపాల్, జగదీష్, వేణు, పుల్లయ్య, విశ్వనాధ్, క్రిష్ణ, శకుంతమ్మ, నాగభూషణ, జయప్రకాష్, శివ, విజయభాస్కర్, చంద్ర, అంజనగౌడ్, కుళ్లాయిస్వామి, జయప్ప, వెంకటరమణ, టీడీపీ నాయకులు ఎన్.విజయభాస్కర్, దేవినేని పురుషోత్తం, మాదినేని రామాంజినేయులు, మోపిడి గోవిందు, వి.సుంకరల్నమ్మ, చాబాల ఎర్రిస్వామి, యర్రగుంట్ల వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**- పాల్గొన్న వైసీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి, టీడీపీ నాయకులు**



మిలాద్-ఉన్-నబీ సందర్భంగా పట్టణంలో జరిగిన ముస్లీంల భారీ ర్యాలీ దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

మహామ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ పర్వదిన వేడుకలు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక ఆసార్ ముబారక్ కట్టవద్ద నుండి జెండా ఊరేగింపు



జండాకు పూలదండవేసి ప్రార్థిస్తున్న టీడీపీ నాయకులు



జండాకు పూలదండవేసి ప్రార్థిస్తున్న యువనేత వై.ప్రణయ్‌రెడ్డి

ప్రారంభమై పట్టణ వీధుల గుండా కొనసాగింది. క్లాక్ టవర్ సర్కిల్‌లో జండా ఊరేగింపులో పాల్గొన్న వైసీపీ యువజన జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్ రెడ్డి, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, ముస్లీం మైనార్టీ నాయకులు మీరాన్‌బాషా, పామిడి సలీమ్, పామిడి జకీర్, బి.ఆసీఫ్, జి.వన్నూరుసాబ్, ఒతూరు బాషా, వడ్ల సలీమ్, టీడీపీ మండల కన్వీనర్ ఎన్.విజయభాస్కర్, మాదినేని రామాంజినేయులు, మోపిడి గోవిందు, నెట్టం రాంబాబు, పి.రాజేష్, యర్రగుంట్ల వెంకటేష్, ఖాదర్‌బాషా, షమ్ము, ఖలంధర్, తాజుద్దీన్ తదితరులు జండాకు పూలమాలవేసి కళాకారుల విన్యాసాలను తిలకించారు. స్థానిక క్లాక్‌టవర్ సర్కిల్‌లో ముస్లీం కళాకారుల ప్రదర్శించిన ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం జరుగగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అపగ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## జీపీఎస్ బిల్లు పత్రాల దగ్ధాన్ని అడ్డుకున్న పోలీసులు..!

**-కాలిపోతున్న బిల్లు పత్రాలపై నీళ్లుపోసి మరీ ఆర్పిన వైనం**

**-యుటీఎఫ్ ర్యాలీకు, నిరసనకు అనుమతులులేవని అడగింత**





రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసన తెలుపుతున్న యుటీఎఫ్ నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన జీపీఎస్ (గ్యారెంటీ పెన్షన్ స్కీమ్) పత్రాల దగ్ధాన్ని పోలీసులు అడ్డుకున్నారు. పాత పెన్షన్ విధానాని ్న పునరుద్ధరించాలని ఉద్యోగ,, ఉపాధ్యాయులు పోరాటాలు చేస్తున్నా పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా బుధవారం అసెంబ్లీ జీపీఎస్ బిల్లును ప్రవేశపెట్టిందంటూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటీఎఫ్) గురువారం ర్యాలీ నిర్వహించి క్లాక్‌టవర్ కూడలిలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపి జీపీఎస్ బిల్లు పత్రాలను దగ్ధం చేస్తుండగా యుపీఎస్ సీఐ వి.హరినాధ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బందితో అక్కడికి చేరుకొని అడ్డుకున్నారు. మంటల్లో కాలిపోతున్న బిల్లు పత్రాలపై సిబ్బందితో జెగ్గులతో నీళ్ళుతెచ్చి పోయించి మరీ ఆర్పి మీకు ర్యాలీ చేయడానికి అనుమతులెవరిచ్చారంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్పచౌదరి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి యం.సుధాకర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా జీపీఎస్ బిల్లును ఆమోదించి మా ఆశలను రాష్ట్ర ప్రభుత్వం చిదిమేసిందని సెప్టెంబర్ 27వ తేదీ సీపీఎస్ ఉద్యోగులందరికీ చీకటి రోజని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యారెంటీలేని పెన్షన్ స్కీమ్‌కు గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ అని పేరు పెట్టడం ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేయడమేనని అక్షేపించారు. ఏ రాష్ట్రంలోలేని కొత్త విధానం, దేశానికి ఆదర్శమని ప్రభుత్వం చెబుతోందని కంట్రిబ్యూషన్ కట్టించుకునే విధానం ఆదర్శమెలా అవుతుందని ప్రశి ్నంచారు. భవిష్యత్తులో జీపీఎస్ చట్టం రద్దు, పాత పెన్షన్ సాధించడంకోసం పోరాటాన్ని కొనసాగిస్తామని అందుకు తగిన ఉద్యమ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సంజీవకుమార్, ఉరవకొండ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, ఉమాపతి, విడపనకల్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీధర్, రఘు, వజ్రకరూరు మండల గౌరవాధ్యక్షులు శ్రీనివాసగుప్త, మైలార్‌లింగ, ఉరవకొండ గౌరవాధ్యక్షులు సంజప్ప, నాగరాజు, బండయ్య, రాజశేఖర్, మధుబాబు, శివ, రవి, ఎర్రిస్వామి, రామచంద్ర, మహేష్, ఇస్లాంబాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**గుత్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



ముస్లింలు ర్యాలీ చేస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తిఆర్ ఎస్‌లో గురువారం ముస్లింల పవిత్రమైన మహ్మద్‌ప్రవర్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో వేలాది సంఖ్యలోముస్లింలు ర్యాలీ చేశారు. అల్లా హుఅక్బర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మక్కా, మదీనా నమూనాలను ప్రదర్శించారు. గుత్తిఆర్ఎస్‌లో జామియా మసీదులో పెద్దఎత్తున అన్నదాన కార యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మతపెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

**గుత్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

పట్టణంలో గురువారం జెవివి, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భగత్‌సింగ్ పోరాటాలు యువతకు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు వెంకటరామిరెడ్డి, నాగరాజు, నిజాం, రమేష్, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పెన్షనర్స్ కార్యాలయంలో ఈ వేడుకలు జరిగాయి.



భగత్‌సింగ్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై టిడిపి నాయకుల ప్రార్థనలు



టిడిపి నాయకులు ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసు నుండి బయటకు రావాలని, ఆయన ఆరోగ్యంగా వుండాలని టిడిపి నేతలు ప్రత్యేక ప్రారన్థనలు గావించారు. గురువారం ముబారక్ దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ హరినాథ్‌గౌడ్, హెచ్ఎం రసూల్, మహమ్మద్‌అలి, టౌన్‌బ్యాంకు జిలాన్, దిల్‌కా శీనా, ఎస్ఎం బాష, తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంజాషువా జయంతి వేడుకలు

**గుత్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

పట్టణంలోని పెన్షనర్ల కార్యాలయంలో గురువారం గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కవిగా రచయితగా అభ్యుదయవాదిగా ఆయనను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అబూబకర్, కుళ్లాయిబాబు, రామ్మోహన్, ఫకృద్దిన్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌డ్రాప్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం





రక్తదానం చేస్తున్న దృశ్యం

**గుంతకల్లు టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని రెడ్‌డ్రాప్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. గురువారం ప్రభుత్వాసుపత్రి ఆవరణ, ట్రావెల్స్ బంగ్లా, మస్తాన్‌వలి దర్గా ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాల్లో ముస్లిం సోదరులతో పాటు ఇతరులు కూడా దాదాపు 150 మంది స్వచ్ఛంధంగా తరలివచ్చి రక్తదానం చేశారు. అంతకుముందు ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ ఖాజీ అబ్దుల్‌రజాక్‌సాహెబ్, ముఫ్తిమన్సూర్‌అలిసాహెబ్ రిబ్బన్ కత్తిరించి శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, సమాజసేవకులు ఇస్మాయిల్, రెడ్‌డ్రాప్ ఫౌండర్ రహిమాన్, అధ్యక్ష, కార్యదర్శులు గులాంమహమ్మద్, షఫి, ఉపాధ్యక్షులు దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 'అమ్మ' ఆధ్వర్యంలో అసుపత్రి, వృద్ధాశ్రమంలో అన్నదానం

**-మహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్ ఉన్ నబీ సందర్బంగా నిర్వహణ**



ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో రోగులు, వారి సహాయకులు, పేదలకు అన్నదానం చేస్తున్న అమ్మ సభ్యులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

ఆదమ్ ముస్లీం మైనార్టీ అసోసియేషన్ (అమ్మ) గురువారం పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులతోపాటు విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాధాశ్రమంలో వృద్ధ అనాధలకు అన్నదానం నిర్వహించింది. దైవ దూత మహమ్మద్ ప్రవక్త జన్మదినంను పురస్కరించుకొని నిర్వహించే మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్నదానం నిర్వహించినట్లు అసోసియేషన్ తెలిపింది. రాబోవు రోజుల్లో అమ్మ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామంది. ఈ కార్యక్రమంలో అమ్మ అధ్యక్షులు జాఫర్, ఉపాధ్యక్షులు దావుద్, సభ్యులు రఫీక్, హరున్, అబ్దుల్, రహిమాన్, సద్దామ్, ఇక్రమ్, అబుబకర్, నాసీర్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బుతో హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువను శుభ్రం చేయించుకున్న రైతులు..!

**-రూ.లక్ష వరకు వేచ్చించి 5 కిలోమీటర్ల మేర కాలువకు మరమ్మతులు**



హంద్రీనీవా కాలువలో ముళ్లపొదలు, పూడికను జేసీబీతో తొలగిస్తున్న దృశ్యాలు

**ఉరవకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురుచూడకుండా రైతులు చేయి చేయి కలిపి హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువను శుభ్రం చేసుకొని నీళ్ల పారించుకున్నారు. వజ్రకరూరు మండలంలో హోతూరు గ్రామంవద్ద నుండి డిస్ట్రిబ్యూటరీ కాలువలో ముళ్ల పొదలు, పూడిక పేరుకుపోవడంతో కాలువలో నీరు పారడంలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులెవరైనా స్పందిస్తారేమోనని వేచి చూసినా ఫలితం లేకపోవడంతో కాలువను శుభ్రం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా రైతులందరూ తలోకొంత డబ్బు వేసుకొని దాదాపు లక్ష రూపాయలు వెచ్చించి హిటాచీలను ఏర్పాటు చేసుకొని కాలువను 5 కిలోమీటర్ల మేర శుభ్రం చేయించారు. దీంతో గురువారం హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువ గుండా నీరు ధర్మపురి చెరువు వరకు పారడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



07ATP28_07ATP28.qxd 28-09-2023 PM 11:34 Page 1



## దెబ్బతిన్న రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

పట్టణంలోని పోలీసు స్టేషన్ సర్కిల్‌లో దెబ్బతిన్న రోడ్డును గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్డుకు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## తాగునీటి ట్యాంకు ఏర్పాటు



తాగునీటి ట్యాంకును ప్రారంభిస్తున్న బొంబాయి రమేష్‌నాయుడు

యాడికి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకును మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు ప్రారంభించారు. కొట్టాలపల్లి గ్రామంలో తాగునీటి సమస్య విపరీతంగా వుండడంతో ఈ ట్యాంకును ఏర్పాటు చేసినట్లు సర్పంచు ఓంకారమ్మ తెలిపారు. దాదాపు 5 లక్షల వ్యయంతో ఈ తాగునీటి ట్యాంకును ఏర్పాటు చేసినట్లు సాంబశివుడు తెలిపారు. ఈ ట్యాంకు ఏర్పాటు వల్ల కొట్టాలపల్లి గ్రామంలో మంచినీటి ఎద్దడికి తెరపడింది. తాగునీటి సమస్య లేకుండా ట్యాంకు ఏర్పాటు చేయడం శుభపరిణామమని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, కొమ్మ ప్రసాద్‌రెడ్డి, టివి ప్రసాద్, ఎంపిటిసి గొద్దుమర్రి రామమోహన్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ సహారా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

తాడిపత్రి అర్బన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



రక్తదానం చేస్తున్న దృశ్యం

మహమ్మద్‌ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పట్టణంలోని గాంధీకట్ట సర్కిల్‌లో ఫ్రెండ్స్ సహారా ఆధ్వర్యంలో గురువారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ సహారా సభ్యులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా హిందూ, ముస్లింసోదరులు దాదాపు 60 మంది మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి సహకరించి విజయవంతం చేసిన రక్తదాతలకు, మిత్రులకు ఫ్రెండ్స్ సహారా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు



జెండాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

యల్లనూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురువారం మిలాద్-ఉన్-నబీ వేడుకలను ముస్లింసోదరులు ఘనంగా నిర్వహించారు. మహమ్మద్‌ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ వేడుకలు నిర్వహించినట్లు ముస్లిం సోదరులు తెలిపారు. పాతపేట నుండి మెయిన్‌రోడ్డు, కోటవీధి వరకు జెండాలతో పిల్లలు, పెద్దలు మహమ్మద్‌ప్రవక్త బోధించిన ప్రార్థనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అలాగే కోటవీధిలో పీర్లచావిడి వద్ద భోజనాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో మహమ్మద్‌ప్రవక్త జయంతి

యాడికి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



శాంతిర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని యాడికి, రాయలచెరువు తదితర గ్రామాల్లో గురువారం మహమ్మద్‌ప్రవక్త జయంతి వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మతగురువులు మహమ్మద్‌ప్రవక్త జీవిత చరిత్ర గురించి వివరించారు. మహమ్మద్‌ప్రవక్త దేవుడే స్వయంగా పంపించిన దేవదూతగా ముస్లిం మత భక్తులు ఆయనను దైవాంశ సంభూతునిగా ఆరాధిస్తారని మత గురువులు ఉద్బోధించారు. ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు జెండాలు చేతబూని శాంతిర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయా మసీదు ఆవరణలో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున హిందూ, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## విందుకు హాజరైన రమేష్‌రెడ్డి



రమేష్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో గురువారం నిర్వహించిన జులూస్ (ర్యాలీ)లో వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి పాల్గొని ముస్లింసోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా రమేష్‌రెడ్డికాలనీలో ఏర్పాటు చేసిన విందులో రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు



భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

యాడికి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలో విజన్ పాఠశాలలో లియోక్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. లియో సభ్యులు భగత్‌సింగ్ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు తెలియచేశారు. ఆయన బాల్య దశ నుండే విప్లవ భావాలను కలిగి దేశం పట్ల అమితమైన ప్రేమ కలిగి వుండేవాడన్నారు. ఆంగ్లేయులను తరిమి కొట్టాలంటే విప్లవాత్మకమైన మార్పులు వస్తేనే సాధ్యమని మన్ని తన మిత్రులు సుఖ్‌దేవ్, రాజ్‌గురుల సహకారంతో ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి చివరకు అమరుడయ్యారని విజన్ పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లియో తిరు, కుమార్‌స్వామి, నరేష్, యువరాజ్, విజన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రవాస్ యోజన కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

పుట్లూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలో బిజెపి మండల అధ్యక్షులు కుందూ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఇందులో భాగంగా మండలంలోని అరకటవేములు, సూరేపల్లి గ్రామాల్లో పర్యటించారు. పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని ఈ ప్రవాస్ యోజన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో 11 శాఖల పోలింగ్ బూత్ ఏజెంట్లను నియమించారు. మండలంలో 37 పోలింగ్ కేంద్రాలు వున్నాయన్నారు. ఈ పోలింగ్ బూతులను ఐదు, ఆరు పోలింగ్ బూతులను ఒక శక్తి కేంద్రంగా ఏర్పాటు చేసి 9 శక్తి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక పోలింగ్ బూత్‌కు 11 మంది ఏజెంట్లను నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గం కన్వీనర్ రవిరాజ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శివ, ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటయ్య, నాయకులు పవన్‌కళ్యాణ్, లక్ష్మినారాయణ, రంగయ్య, ఎల్లప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ప్రవాస యోజన కార్యక్రమం



ముస్లిం సోదరునికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, అనంతపురం జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు సూచనల మేరకు తాడిపత్రి పట్టణంలోని 242వ బూత్‌లో మండల ప్రవాస యోజన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. అలాగే సీనియర్ నాయకులు మద్దిలేటిస్వామిని పరామర్శించి తన చిన్ననాటి ముస్లిం మిత్రులను కలిసి మిలాద్ ఉన్ నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా బూత్‌లో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్రమోడి పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ముఖ్యంగా మన దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, యువమోర్చా పట్టణ అధ్యక్షులు ఈశ్వర్‌రాజు, నాగేంద్రప్రసాద్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీలు ఏర్పాటు పూర్తి చేయండి



సమావేశంలో పాల్గొన్న అధ్యక్షులు గంగాధర్

యాడికి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో గురువారం మండల అధ్యక్షులు పొట్టి గంగాధర్ ఆధ్వర్యంలో భాజాపా నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. బూత్ కమిటీలను పూర్తి చేసి బిజెపి బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి 18 రకాల చేతివృత్తి కళాకారులకు చేనేత కార్మికులకు ముద్ర రుణాలను అందించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేసినట్లు ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా తాడిపత్రి అసెంబ్లీ కన్వీనర్ రంగనాథరెడ్డి, లక్ష్మీదేవి, రాజశేఖర్, చౌడయ్య, వేణుగోపాల్, రంగస్వామి, మురళీకృష్ణ, నాగశేఖర్, ఆదినారాయణ, శ్రీనివాసులు, కంబగిరిరాముడు, రామకృష్ణ, రఘునాథ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో టీడీపీ నాయకుడు మృతి

అగళి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని బొమ్మాసనపల్లి గ్రామానికి చెందిన చిక్కప్పయ్య(35) గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతి చెందారు. తెలుగుదేశ ంపార్టీలో క్రియాశీలక సభ్యునిగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి ఎప్పుడూ కృషి చేసేవాడని, ఉన్నఫలంగా ఉదయం 9 గంటల సమయంలో తల తిరగడంతో అక ్కడే పడిపోవడం, వెంటనే మృత్యు ఒడిలోకి జారుకున్నాడు. అతనికి భార్య పిల్లలు ఉన్నారు. చిక్కప్పయ్య మృతికి తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు గుండెమల తిప్పేస్వామి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. చిక్కప్పయ్య మృతి పార్టీకి తీరని లోటని వారు అన్నారు. చిక్కప్పయ్య మృతితో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మృతుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఎమ్మెల్యేను కలిసిన పట్టణ సీఐ

కదిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ఎమ్మెల్యేకు బొకేను అందిస్తున్న సిఐ

కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డిని గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో కదిరి పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టిన డివి. నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్టణంలోని వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంత పరిస్థితులను వారం రోజులపాటు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని, ఎమ్మెల్యేకు తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



వార్డెన్‌పై అగ్రహం వ్యక్తం చేస్తున్న ఫుడ్ సేఫ్టీ మెంబర్

కదిరి టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ప్రభుత్వం అమలు చేసిన నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉమ్మడి జిల్లా ఫుడ్ సేఫ్టీ అడ్వైజర్ కమిటీ సభ్యులు గుజ్జల లక్ష్మణ్‌కుమార్ పేరొ ్కన్నారు. గురువారం కదిరి మండలంలోని కాళసముద్రం సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలను, భోజన గదిని, మరుగుదొడ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. రెండు రోజులుగా కోడిగుడ్లు, చికెన్ ఇవ్వడం లేదని ఆయన దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు. కోడిగుడ్లు పంపిణీ చేయకపోవడంపై వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద విద్యార్థులకు ఎన్నో పథకాలు అమలు చేస్తోందని, క్షే త్రస్థాయిలో వార్డెన్లు, నీరు గార్చే విధంగా వ్యవహరించ రాదన్నారు. తమ సొంత పిల్లలలాగే సంక్షేమ విద్యార్థులను కూడా చూసుకోవాలని సూచించారు.

## అత్యంత వైభవంగా " మిలాదున్ నబీ "

- యువత అత్యుత్సాహంకు ఓ వ్యక్తి తీవ్రగాయాలు





శోభాయాత్ర దృశ్యాలు

గుంతకల్లు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

గుంతకల్లు పట్టణంలో మిలాదున్ నబీ పండువను పురస్కరించుకుని ముస్లీమ్ మైనార్టీ వివిద సంఘాల పర్యవేక్షణలో గురువారం సాయంత్రం పోర్టర్‌లైన్ నుండి ప్రధాన రహదారుల మీదుగా పాతగుంతకల్లు బీరప్పకూడలి వరకు శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. సదరు శోభాయాత్రలో ఓవైపు పలువురు యువత కేరింపులతో వారి వాహనాలలో పెద్ద శబ్దం చేస్తూ అత్యుత్సాహంగా రోడ్లపై సంచరించడంతో పలు అపశృతుల సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఓవైపు వాహనాలు ఢీకొన్న సంఘటనలు, ఈక్రమంలోనే ఓ వ్యక్తిని ఢీకొని ఆసుపత్రి పాలు చేసిన సంఘటన చోటుచేసుకోవడం గమనార్హం, మరోవైపుగా పలువురు భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలో పాల్గొన్నారు. కాగా పలు అపశృతి సంఘటనల పట్ల, యువత కేరింతల వికృతచేష్టల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూన్న తీరుండటం గమనార్హం. సదరు సంఘటనల పట్ల పోలీసులు పలు వాహనాలను సీజ్ చేస్తూ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈక్రమంలో శోభాయాత్రను పురస్కరించుకుని రాజకీయపార్టీల శ్రేణులు, పలు సంఘాల శ్రేణులు తమ వంతు వితరణగా మజ్జిగ, పాలు, నీటిని అందచేశారు. వారి శోభాయాత్రకు పోలీసులకు ఓ సవాల్‌గా మారినా యువత చేష్టల పట్ల విసుగుచెందిన తీరుండటం విశేషం

## మహిళా రిజర్వేషన్‌ను తక్షణం అమలుచేయాలి

- ఐద్వా మహిళా సంఘం - మహిళల సంతకాల సేకరణ

గుంతకల్లు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహణ దృశ్యం

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి మహిళల పట్ల దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలు పెరుగుతుండటం శోచనీయమని, గత కొద్ది రోజుల క్రితం పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం హర్షించదగ్గ విషయమైనా సదరు బిల్లు తక్షణం అమలు చేయాలని ఐద్వా మహిళా సంఘం డిమాండ్ చేసింది. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని ప్రధాన రహదారి వద్ద చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణం అమలు చేయాలన్న డిమాండ్‌తో మహిళలచే సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ మహిళలకు భద్రత కరువైందనడానికి తార్కాణంగా జరుగుతున్న దారుణాల సంఘటనలే తార్కాణమని, మహిళల పట్ల న్యాయ రక్షణగా చట్టాలు అమలు చేయాలని, ఈక్రమంలోనే కేంద్ర ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే తక్షణం మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉధ్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి, గౌతమి, సుగుణ, రాణి, శ్రావణి పాల్గొన్నారు.

## సుకో బ్యాంకుచే 9 శాతం డివిడెండ్ ప్రకటన

బళ్లారి, సెప్టెంబర్28, ప్రభాతవార్త

సహకార రంగంలో అగ్రస్థానంలో ఉన్న సుకో బ్యాంకు 30వ వార్షిక సర్వసభ్య సామాన్యసభ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఆవరణలో జరిగింది. బ్యాంకు అధ్యక్షుడు మోహిత్‌మస్కీ మాట్లాడుతూ తమ సుకో బ్యాంకు 9 శాతం డివిడెండ్‌ను కలిగి ఉన్నట్లు ప్రకటించారు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుగా సుకో బ్యాంకును పరివర్తించేందుకు రిజర్వ్ బ్యాంకుకు విజ్ఞప్తి చేసే విషయమై సభలో చర్చ జరగగా, సర్వామోదంతో నిర్ణయం తీసుకున్నారు. మదుపరులకు 9 శాతం డివిడెండ్‌ను ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. సుకో బ్యాంకు మొత్తం టర్నోవర్ ఈ 2023 మార్చి నాటికి రూ.1500 కోట్లు దాటినట్లు సహకార రంగంలో అత్యంత వినియోగదారుల ప్రియంగా ఉన్న రైతులు, విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, చిరు వృత్తులు చేసుకునే వారికి చిన్న, భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు ప్రోత్సాహం అందించేందుకు అనేక జనపరమైన రుణ యోజనలను జారీలోకి తీసుకొచ్చామన్నారు. సుకో బ్యాంకు ఈ సంవత్సరం మైక్రో ఫైనాన్స్ యోజనను జారీలోకి తెచ్చినట్లు, 11 వేల మంది సభ్యులకు రూ.44 కోట్లు రుణాలను వితరణ చేసి మైక్రో ఫైనాన్సింగ్ రంగంలో తన ప్రతిష్టను విస్తరించుకుందన్నారు. సుకో బ్యాంకు ఇన్‌చార్జి మేనేజింగ్ డైరెక్టర్ పార్థమొండల్, బ్యాంకు పాలకమండలి కార్యదర్శి విఠల్‌రావు, ఉపాధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, బ్యాంకు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణా కేంద్రం ప్రారంభం

- యువత సద్వినియోగం చేసుకోవాలి - ఎస్సై గోపి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై గోపి

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ఏకల్ గ్రామోథన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కుర్లి భవనంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఎస్సై గోపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై గోపితో పాటు బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మెన్ ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క్ ప్రముఖ్ సుబ్బరాజు గుప్తా, జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ నరసింహారావు, ఏకల్ గ్రామోతన్ ఫౌండేషన్ దక్షిణ విభాగ్ కార్యదర్శి రాజేందర్, సత్యసాయి జిల్లా అంచల్ కార్యదర్శి రామక్రిష్ణ, పశుసంవర్ధ శాఖ వైద్యాధికారి ప్రవీణ్, రిటైర్ట్ తెలుగు పండింట్ రామచంద్రారెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఏకల్ గ్రామోత్తర్ ఆధ్వర్యంలో యువతీ యవకులకు ఉచితంగా ఎంబ్రాయిడింగ్, కంప్యూటర్‌లో శిక్షణ ఇవ్వటం ఉపాధి అవకాశాలు మెరుగపడతాయన్నారు. నగరాలకు వెళ్లి శిక్షణ పొందాల్సిన అవసరం లేకుండా ఇక్కడే మన ప్రాంతంలోనే యువతకు స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇ వ్వడం యువతకు మంచి అవకాశం అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకశాలు మెరుగుపరచుకోవాలని ఎస్సై సూచించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అంచల్ అధ్యక్షులు శేషు, మండల ఐవిడి అధ్యక్షులు పిట్టా ప్రభాకర్‌రెడ్డి, మండల ఏకల్ ఇంచార్జ్ అధ్యక్షులు నాగేశ్వరయ్య, అభియాన్ సభ్యులు నాగభూషణం, శ్రీరాములు, సుబ్బరాయప్ప, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నెట్టికంటుని హుండీ కానుకల దోపిడి ప్రధాన ముద్దాయి అరెస్ట్

- కేవలం రూ.13వేలు స్వాధీనం

- నేరచరిత్ర కల్గినా సెక్యురిటీ విధి నిర్వహణ భాధ్యతలు కల్పించిన దేవాదాయశాఖ మొద్దు నిద్ర తీరా...?

గుంతకల్లు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



కృష్ణారెడ్డి అరెస్ట్ చూపుతున్న డిఎస్‌పి.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఈనెల 17వ తేదీ శ్రీవారి హుండీల్లో భక్తాదులు సమర్పించుకున్న కానుకల దోపిడీ సంఘటనలో ముద్దా యిలుగా గుర్తించిన ప్రధాన ముద్దాయి పరారీలో ఉండగా రెండవ ముద్దాయిని కసాపురం పోలీస్‌స్టేషన్ అధికారులు బుధవారం అరెస్టు చూపిన వైనంలో 24గంటల సమయం ముగియక ముందే గురువారం సాయంత్రం ప్రధాన ముద్దాయి 58యేళ్ల శెట్టిపల్లి క్రిష్ణారెడ్డిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు విలేఖరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గుంతకల్లు డిఎస్‌పి యు.నరసింగప్ప తెలిపిన వివరాల మేరకు... ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలోని ఆలయంలో ఈనెల 17వ తేదీన చోటుచేసుకున్న హుండీల కానుకల దోపిడి సంఘటనలో ముద్దాయిలను సిసి కెమెరాల ద్వారా గుర్తించిన వైనంలో ఆలయ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. సదరు సంఘటనపై జిల్లా ఎస్‌పి అన్బురాజన్ ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో విచారణ చేపట్టి ముద్దాయిలను గుర్తించి బుధవారం రోజున ఎ-2 ముద్దాయిగా ఉన్న దేశికాచార్యులు ( స్వయానా ఆలయం అనువంశిక ధర్మకర్త సమీప బంధువు)ను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఆ మేరకు పరారీలో ఉన్న ఎ-1 ప్రధాన ముద్దాయి ఆలయం సెక్యురిటీ గార్డు సూపర్వైజర్ శెట్టిపల్లి క్రిష్ణారెడ్డిను ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటుతో దోనిముక్కల రోడ్డు బళ్లారి వైపుకు వెళ్ల రహదారిలోని లక్కి దాబాలో ఉన్నట్లు సమాచారంతో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అతని గతంలోని రికార్డులను పరిశీలించగా నేరచరిత్ర బహిర్గతమైందని, గత 2005 యేడాదిలో గుడి వద్ద ఓ మహిళ మెడలో బంగారు చైన్‌ను దొంగతనం చేయయత్నించాడని, సదరు చోరీపై కసాపురం పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 19/2005 యు/ఎస్ 379 ఐపిసి ఆర్/డబ్ల్యు 511గా కేసు నమోదుతో రిమాండ్‌కు పంపించిన సంఘటన ఉందని, ఈక్రమంలో అతను తమ పోలీసులకు నేరస్థుడుగా చిరపరిచితుడే. ఇదిలా ఉండగా నేరమయ చరిత్ర గల వారి పట్ల మమకారంగా విధినిర్వహణ భాధ్యతలకు పరోక్షంగా దేవస్థానం అధికారులు, దేవాదాయశాఖ అధికారులు అప్పగిస్తున్న తీరులో వారు మొద్దునిద్రలో ఉన్నట్లు స్థానికంగా పలు విమర్శలు వినిపిస్తుండటం గమనార్హం.

## నేడు కర్ణాటక బంద్



దరూరు పురుషోత్తంగౌడ

బళ్లారి, సెప్టెంబర్28, ప్రభాతవార్త

తమిళనాడుకు కావేరీ జలాల విడుదల విషయమై తలెత్తిన వివాదం నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రంలో వివిధ రైతుసంఘాలు, ప్రజాపర సంఘ సంస్థలు, కన్నడపర సంఘాలు శుక్రవారంనాడు కర్ణాటక బంద్‌కు పిలుపునిచ్చాయి. బంద్ జరగనున్న దృష్ట్యా రాష్ట్రంలో ఇప్పటికే వివిధ స్కూళ్లు, కాలేజీలు స్వచ్ఛందంగా శుక్రవారంనాడు సెలవు ప్రకటించగా, బంద్‌కు పలు వ్యాపార, వాణిజ్య సంఘసంస్థలకు చెందిన వారు రైతులు చేస్తున్న బంద్‌కు తమ మద్దతు వ్యక్తం చేసి తమ వ్యాపార లావాదేవీలను స్వచ్ఛందంగా బంద్ చేస్తున్నట్లు ప్రకటించాయి. అయితే జిల్లా పోలీసుశాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో సార్వజనికులకు బంద్ జరిపే సంఘసంస్థల వారెవరైనా ఇబ్బందికి గురి చేయకూడదని జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు తెలిపారు. బలవంతంగా తెరిచిన దుకాణాలను, ఇతర షాపింగ్ కాంప్లెక్స్‌ను బలవంతంగా మూసివేసే చర్యకు ప్రదర్శనకారులు దిగితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతియుతంగా ప్రతిఘటన చేస్తే అందుకు తమ అభ్యంతరంలేదని, హింసాత్మక ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తుంగభద్ర రైతుసంఘం శుక్రవారం జరిగే కర్ణాటక బంద్‌కు మద్దతు తెలపడంలేదని సంఘం అధ్యక్షుడు దరూరు పురుషోత్తంగౌడ తెలిపారు.

## దేశం గర్వించదగ్గ అమరవీరుడు భగత్‌సింగ్



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఏఐడీవైఓ జిల్లా కార్యదర్శి జగదీష్ నేమకల్

బళ్లారి, సెప్టెంబర్28, ప్రభాతవార్త

స్వాతంత్ర్య పోరాట సమయంలో తనకు తాను మొక్కవోని ధైర్యం ప్రదర్శించి దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహావీరుల్లో ఒకటిగా భగత్‌సింగ్ నిలిచారని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరధీరుడు భగత్‌సింగ్‌ను నేటి యువతరం స్ఫూర్తి పొందాలని ఏఐడీవైఓ జిల్లా కార్యదర్శి జగదీష్‌నేమకల్ అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలోని కౌల్‌బజార్ టెక్నికల్ హాస్టల్‌లో ఏఐడీవైఓచే భగత్‌సింగ్ 116వ జయంతిని ఆచరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఆయన విప్లవాత్మక పోరాటాలు చేసిన మహావీరుల్లో షాహిద్‌భగత్‌సింగ్ ధీమంత నాయకుడని చిన్ననాటి నుంచి స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొని బ్రిటీష్ వారికి బుద్ధి చెప్పారన్నారు. వ్యక్తులు మరణించి ఉండవచ్చు, అయితే వారి భావనలు మరణించవు అని భగత్‌సింగ్ వ్యక్తిత్వాన్ని వివరించారు. ఈ సందర్భంలో హాస్టల్ వార్డెన్ కొట్రేష్, సభ్యులు పంపాపతి, శేఖర్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

29-9Pg10:Layout 1 01/01/01 5:47 AM Page 1






## మార్పులు చేర్పులతో ఆసీస్ తుదిజట్టు రెడీ

**కాన్‌బెర్రా:** క్రికెట్ ఆస్ట్రేలియా ప్రపంచకప్‌లో పాల్గొనే తమజట్టును కొద్దిసేపటి కిందట అధికారికంగాప్రకటించింది. ఈజట్టులో ఊహించిన విధంగానే గాయం నుంచి పూర్తిగా కోలుకోని ఆస్టన్ అగర్‌కు చోటు దక్కలేదు. ఆతనిస్థానంలో మార్నస్ లబుషేన్ జట్టులోకి వచ్చాడు. గాయంనుంచి కోలుకుంటున్న ట్రావిస్ హెడ్ తన స్థానం దక్కించుకోగలిగాడు. మిగిలిన జట్టు మొత్తం గతంలోప్రకటించిన విధంగానే కొనసాగుతుందని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. వరల్డ్‌కప్‌లో ఆసీస్ తన తొలిమ్యాచ్‌ను అక్టోబరు 8న ఆడుతుంది. చెన్నైలో జరిగే ఈ మ్యాచ్‌లో ఆసీస్ టీమిండియాను ఢీకొంటున్నది. అంతకుముందు ఆసీస్ రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడుతుంది. సెప్టెంబరు 30న నెదర్లాండ్స్‌తోను, అక్టోబరు 3న పాకిస్థాన్‌తోను కమ్మిన్స్‌సేన తలపడుతుంది. ఆసీస్ తుదిజట్టులో కెప్టెన్‌గా ప్యాట్‌కమిన్స్, స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్, కేమరూన్ గ్రీన్, మిచెల్ మార్ష్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టొయినిస్, సీన్ అబ్బట్, మార్నస్ లబుషేన్, అలెక్స్ క్యారీ, జోష్ ఇంగ్లిష్, జోష్ హేజిల్‌వుడ్, ఆడమ్ జంపా, మిచెల్ స్టార్క్‌లు ఎంపికయ్యారు.




## వన్డే వరల్డ్‌కప్ జట్టులోకి అశ్విన్

### ఒకే ఒక్క మార్పుతో భారత్‌జట్టు ఫైనల్ టీమ్

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్‌కోసం తొలుత ప్రకటించిన భారత జట్టులో అశ్విన్‌కు చోటు దక్కలేదు. తదనంతరపరిణామాల్లో జట్టులో ఎంపికయన అక్షర్‌పటేల్ గాయపడటం, ఆసీస్‌తో సిరీస్‌కు అశ్విన్ భారత జట్టులోకి రావడం, వచ్చీరావడంతోనే చెలిరేగిపోయి రెండు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు తీసుకుని సంచలనం చేయడంతో వన్డేవరల్డ్‌కప్‌లో జట్టులోకి వచ్చాడు. అక్షర్‌కు ప్రత్యామ్నాయంగా అశ్విన్‌ను తెచ్చారు. వరల్డ్‌కప్‌లో భారత్ తన తొలిమ్యాచ్‌ను వచ్చేనెలువ తేదీ చెన్నైలో ఆడుతుంది. ఆసీస్‌జట్టుతో తొలిమ్యాచ్, 14న భారత్ పాకిస్థాన్‌తో పోటీపడుతుంది. వీటికిముందు భారత్ రెండు వార్మప్ మ్యాచ్‌లూడుతుంది. సెప్టెంబరు 30న ఇంగ్లండ్‌తోను, అక్టోబరు 3న నెదర్లాండ్స్‌తో రోహిత్ సేన తలపడుతుంది. ఇక భారత్ తుదిజట్టులో మార్పులుచేర్పులకు గురువారమే చివరి తేదీ కావడంతో అశ్విన్‌ను తీసుకువచ్చే ఒక్కమార్పుతోనే తుదిజట్టును వెల్లడించింది. కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్, కెఎల్‌రాహుల్; ఇషాన్‌కిషన్, శార్దూల్‌ఠాకూర్, జస్‌ప్రీత్‌బుమ్రా, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌లు ఉన్నారు.

## శంషాబాద్‌లో పాక్ క్రికెట్ జట్టుకు అపూర్వ స్వాగతం

**హైదరాబాద్:** ప్రపంచకప్ ఆడేందుకు భారత్‌గడ్డపైకి అడుగుపెట్టిన పాకిస్థాన్ జట్టుసభ్యులకు హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. దాయాది పాకిస్థాన్‌కు చెందిన క్రికె టర్లకు మన గడ్డపై అద్భుతమైన అతిథి మర్యాదలు అందుతున్నా యి. వందలాదిమంది ఫ్యాన్స్ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో స్వాగ తలం పలికారు. బస్సులో ఎయిర్ పోర్టునుంచి హోటల్‌కు చేరుకున్నా క హోటల్ సిబ్బందిచప్పట్లతో వారికి స్వాగతం పలికారు. ఈ ఆతిథ్యానికి పాక్ క్రికెటర్లు ఫిదా అయిపోయారు. పాకిస్థాన్ అభిమా నుల సంగతైతే చెప్పనలవికాదు. పాక్‌క్రికెట్‌బోర్డుకూడా ట్వీట్టర్ (ఎక్స్)లో ఒకవిడియో పోస్టు చేసిం ది. థ్యాంక్స్ ఇండియా అంటూ పాకిస్థానీలు స్పందిస్తున్నారు. పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్‌తోపాటు మరి కొందరు పాక్‌క్రికెటర్లకు కాషాయరంగులోని శాలువాలు కప్పి మరీ స్వా గతం పలకడం విశేషం. ఒక పర్యాటక జట్టుకు ఇంతగొప్ప స్వాగతం లభించడం నాజీవితంలో ఎప్పుడూ చూడలేదు. థ్యాంక్స్ ఇండియా 2025లో ఛాంపియన్స్‌ట్రోఫీ ఆడేందుకు మాదేశానికి వచ్చినపుడు కూడా మీజట్టుకు ఇదే తరహాలో అంతే ఎనర్జీతో స్వాగతం అందిస్తాం. మేం ఇపుడు మీకు బాకీ పడ్డాం. మీరాకకోసం ఎదురుచూస్తున్నాం అం టూ ఒక పాక్‌జాతీయుడు ట్వీట్‌చేసారు. కొందరు మాత్రం బాబర్‌ను చూసి మోకరిల్లాలని, బాబరఖ్ పీల్చిన గాలినే భారతీయులంతా పీల్చే అదృష్టం వాళ్లకు వచ్చిందంటూ అతిగా ట్వీట్లుచేసారు. 2016లో టి20 ప్రపంచకప్‌కోసం భారత్‌కు వచ్చిరన పాకిస్థాన్ మళ్లీ ఏడేళ్ల విరామం తర్వాత భారత గడ్డపై ప్రవేశించింది. అక్టోబరు పదవ తేదీవరకూ హైదరాబాద్‌లో ఉంటుంది. శుక్రవారం ఆజట్టు ఉప్పల్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో వార్మప్ మ్యాచ్ ఆడుతుంది. అక్టోబరు 3న హైదరాబాద్‌లోనే ఆసీస్‌తో పాక్‌జట్టు వార్మప్ మ్యాచ్ ఆడుతుంది. అలాగే ఆరవ తేదీ ప్రపంచకప్‌లో తొలిమ్యాచ్ ఇక్కడే నెదర్లాండ్స్‌తో తలపడుతుంది. పదవ తేదీ హైదరాబాద్‌లోనే శ్రీలంకతో తలప డుతుంది. అక్టోబరు 14న భారత పాకిస్థాన్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలోజరుగుతుంది.





19వ ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కలుసుకున్న దృశ్యం

## వార్మప్ మ్యాచ్‌లకు టీమ్‌కెప్టెన్ దూరం

**జోహాన్స్‌బర్గ్:** వన్డే ప్రపంచకప్‌కు ముందు దక్షిణాఫ్రికా జట్టుకు బిగ్‌షాక్ తగిలింది. వ్యక్తిగత కారణాలతో ఆ జట్టు కెప్టెన్ టెంబా బవుమా టీమ్‌ను వదిలి స్వదేశం వెళ్లిపోయాడు. ప్రపంచకప్ నేపథ్యంలోజరిగే రెండు వార్మప్ మ్యాచ్‌లకు కూడా టెంబా బవుమా అందుబాటులో ఉండటంలేదు. ఆతని గైర్హాజర్‌తో ఇపుడు ఎయిడెన్‌మార్‌క్రమ్ జట్టును నడిపిస్తున్నాడు. కుటుంబ పరమైన కారణాలతోనే బమవుమా జట్టును వీడినట్లు తెలుస్తోంది. ఆతని కుటుంబంలో ఎవరో తీవ్ర అనారోగ్యానికి గురయినట్లు తేలింది. ఇకప్రపంచకప్ తొలిమ్యాచ్‌లోపు టెంబా బవుమా జట్టుతో కలుస్తాడని క్రికెట్ దక్షిణాఫ్రికా చెపుతోంది. ఆఫ్ఘనిసానంతన్; న్యూజిలాండ్ తోజరిగే ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్‌లకు టెంబా బవుమా దూరం అయ్యాడు. శుక్రవారం ఆఫ్ఘన్‌తో ఆడే తొలి వార్మప్‌మ్యాచ్ రెండోతేదీ న్యూజిలాండ్‌తో రెండో మ్యాచ్ ఆడుతుంది. వరల్డ్‌కప్‌లో తొలి మ్యాచ్ ఢిల్లీ వేదికగా శ్రీలంకతో ఆడుతుంది. ఇప్పటికే భారత్‌చేరిన దక్షిణాఫ్రికా టీమ్ తిరువనంతపురంలో ముమ్మరసాధనచేస్తోంది. వన్డే కప్‌కోసం దక్షిణాఫ్రికా జట్టును ముందుగా టెంబా బవుమా, గెరాల్డ్




కోయిట్జీ, క్వింటన్ డీకాక్, రీజా హెన్రిక్స్, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, ఆండిలే పెహ్లుక్వాయో, కేశవ్‌మహరాజ్, ఎయిడెన్ మార్‌క్రమ్, డేవిడ్ మిల్లర్, లుంగి ఎంగిడి, లిజాడ్ విలియమ్స్, కగిసో రబాడా, టబ్రెజ్ షంసీ, రాసీవన్‌డర్‌డస్సెన్‌లు ఉన్నారు.

## ఈక్వెస్ట్రియన్‌లో భారత్‌కు మరో పతకం

**హ్యాంగ్‌ఝౌ(చైనా):** ఆసియా క్రీడల్లో ఈక్వెస్ట్రియన్‌లో భారత్‌కు మరోపతకం దక్కింది. వ్యక్తిగత డ్రెస్సేజ్ విభాగంలో అనుష్ గార్వాలా కాంస్యపతకంతో విజేతగా వచ్చాడు. ఆసియా క్రీడల్లో వ్యక్తిగత డ్రెస్సేజ్ ఈవెంట్‌లోభారత్‌కు ఇదే తొలిపటకం. ఈక్వెస్ట్రియన్‌లో ఇప్పటికే భారత్



బంగారుపతకం సాధించింద. ఇ సుదీర్తి హాజెలా, హృదయ్ విపుల్ అనూష్ గార్వాలా, దివ్యకృతి సింగ్‌లతోకూడిన భారత బృందం ఈక్వెస్ట్రియన్‌లో డ్రెస్సేజ్ ఈవెంట్‌లో గెలిచి పసిడిపతకం సొంతంచేసుకున్నారు. ఇక టెన్నిస్‌లో పురుషుల డబుల్స్‌లో భారత జోడీ సాకేత్ మైనేని, రామ్‌కుమార్ రామనాథన్‌లు స్వర్ణపతకానికి అడుగుదూరంలో నిలిచారు. సెమీఫైనల్‌లో కొరియా జోడీ సోనోన్‌వూ క్వాన్, సియోంచన్‌పై 6-1, 6-7,10-0 తేడాతో విక్టరీ నమోదుచేసి ఫైనల్స్‌కు దూసుకువెళ్లింది. కాగా ఆసియా క్రీడల్లో భారత్ ఆరుస్వర్ణపతకాలు సాధించింది. ఎనిమిది సిల్వర్, 11 రజతం పతకాలతో మొత్తం 25 పతకాలతో ప్రకాశిస్తే చైనా మొత్తం 167 పతకాలతోను, కొరియా 86 పతకాలు, జపాన్ 78 పతకాలతో మొదటిమూడుస్థానాల్లో నిలిచాయి.

## కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, సెప్టెంబరు 28:** దేశీయంగా బంగారం రిటైల్ ధరలు గతంలో ఎన్నడూ చూడని విధంగా గురువారం తగ్గాయి. 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.600 తగ్గింది. చెన్నైలో రూ.54,100, ముంబైలో రూ.53,900, ఢిల్లీలో రూ.54,050, కోల్‌కతాలో రూ.53,900, కేరళలో రూ.53,900, వడోదరలో రూ.53,950, జైపూర్‌లో రూ.54,050, కోయంబత్తూరులో రూ.54,100, మధురైలో రూ.54,100, సూరత్‌లో రూ.53,950, నాసిక్‌లో రూ.53,930, బళ్లారిలో రూ.53,900, గురుగావ్‌లో రూ.54,050, నోయిడాలో రూ.54,050 వద్ద రిటైల్ మార్కెట్లలో విక్రయాలు జరిగాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర 10 గ్రాములకు రూ.650 మేర తగ్గింది. చెన్నైలో రూ.59,020, ముంబైలో రూ.58,800, ఢిల్లీలో



రూ.58,950, కోల్‌కతాలో రూ.58,800, కేరళలో రూ.58,800, వడోదరలో రూ.58,850, జూపూర్‌లో రూ.58,950, కోయంబత్తూరులో రూ.59,020, మధురైలో రూ.59,020, సూరత్‌లో రూ.58,850, నాసిక్‌లో రూ.58,830, బళ్లారిలో రూ.58,800, గురుగావ్‌లో రూ.58,950, నోయిడాలో రూ.58,950 వద్ద ఉన్నాయి. ఎపి, తెలంగాణ నగరాలైన విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కడప, తిరుపతి, విశాఖ, విజయవాడ, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,900లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.58,800లుగా ఉంది. ఇదే క్రమంలో వెండి ధరలను పరిశీలిస్తే, కేజీకి రూ.500 తగ్గి 76,500 రూపాయలుగా కొనసాగుతున్నాయి.

## ఎవర్‌గ్రాండ్ షేర్ల ట్రేడింగ్ నిలిపివేత

**హాంకాంగ్, సెప్టెంబరు 28:** అప్పుల ఊబిలో కూరుకు పోయిన చైనా స్థిరాస్తి దిగ్గజం ఎవర్‌గ్రాండ్ షేర్ల ట్రేడింగ్‌ను గురు వారం హాంకాంగ్ మార్కెట్లో నిలిపి వేశారు. మరో రెండు అను బంధ సంస్థల షేర్ల ట్రేడింగ్‌ను కూడా సస్పెండ్ చేసినట్లు హాంకాంగ్ స్టాక్ ఎక్ఛేంజ్ ప్రకటిం చింది. భారీ ఎత్తున పేరుకు పోయిన రుణ బకాయిలను కంపెనీ పునర్వ్యవస్థీకరించుకునే అవకాశాలు కన్నగిల్యానే విశ్లేషణలు వెలువడుతున్న తరుణంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం విశేషం. అయితే తాజా సస్పెన్షన్‌కు కారణమేంటనే విషయాన్ని మాత్రం కంపెనీ, స్టాక్ ఎక్ఛేంజ్ వెల్లడించలేదు. జూన్ ముగిసే నాటికి ఎవర్‌గ్రాండ్‌కు 328




బిలియన్ డాలర్ల రుణ బకాయిలున్నాయి. ఈ మేరకు ఆయా రుణదాతలతో జరుపుతున్నా, పునర్వ్యవస్థీకరణ చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. విదేశీ రుణదాతలతో జరుపుతున్న చర్చలు డోలాయమానంలో పడ్డాయని గత ఆదివారం కంపెనీ తెలిపింది. చైనాలో కంపెనీకి చెందిన ఓ ప్రధాన అనుబంధ సంస్థలపై ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించడమే అందుకు కారణమని వెల్లడించింది. 'చైనా ఎవర్‌గ్రాండ్ న్యూ ఎనర్జీ వెహికల్ గ్రూప్', 'ఎవర్‌గ్రాండ్ ప్రాపర్టీ సర్వీసెస్ గ్రూప్' షేర్ల ట్రేడింగ్ కూడా తాజాగా నిలిచిపోయాయి. రెండేళ్ల క్రితం ఎవర్‌గ్రాండ్ రుణ చెల్లింపులు చేయలేకపోయింది. దీనిపై ఇటీవలే చైనా పోలీసులు తొలిసారి కంపెనీపై క్రిమికల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇది జరిగిన కొన్ని వారాల్లోనే రెండోసారి ఎవర్‌గ్రాండ్ షేర్ల ట్రేడింగ్ నిలిచిపోవడం విశేషం. చైనాలో ఎవర్‌గ్రాండ్ ప్రధాన యూనిట్ అయిన హెంగ్డా రియల్ ఎస్టేట్ ఇటీవల 4 బిలియన్ యువాన్ల చెల్లింపులను చేయలేక చేతులెత్తేసింది. అయితే దీన్ని పరిష్కరించుకునేందుకు అన్ని పక్షాలతో కలిసి పనిచేస్తున్నట్లు సోమవారం కంపెనీ వెల్లడించింది. ఈ యేడాది తొలి అర్ధభాగంలో ఎవర్‌గ్రాండ్ నష్టాలు గణనీయంగా తగ్గినట్లు ఇటీవలే కంపెనీ ప్రకటించింది. దీంతో ఇన్వెస్టర్లు ఊపిరి పీల్చుకున్నారు. ఈ యేడాది ప్రారంభంలో చైనా స్థిరాస్తి విపణిలో వచ్చిన స్వల్పకాలం గిరాకీ వల్లే ఆదాయం పెరిగి నష్టాలు తగ్గాయని కంపెనీ తెలిపింది. కానీ నాటి నుంచి కంపెనీని మళ్లీ ప్రతికూల పరిణామాలు వెంటాడుతూ వస్తున్నాయి. రుణ పునర్వ్యవస్థీకరణ చర్చల్లో ఎలాంటి పురోగతి లేకపోవడం, ప్రభుత్వ దర్యాప్తులు వంటి పరిణామాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల నుంచి ఒత్తిడి ఎక్కువైంది. కంపెనీ మనుగడ కోసం కొత్త ప్రణాళికలతో ముందుకు రాలేకపోతే, మూసివేయాలని వారంతా ఒత్తిడి చేస్తున్నారు.


## బ్యాంకింగ్ షేర్లు రయ్‌రయ్..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** గడచిన కొన్ని త్రైమాసికాలుగా దేశంలోని ప్రభుత్వ రంగబ్యాంకులు తమ పనితీరులో గణనీయమైన పురోగతిని సాధించాయి. ప్రైవేట్ బ్యాంకులతో పోటీపడుతూ తమ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తున్నాయి. షేర్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడం రిస్క్‌తో కూడుకున్నప్పటికీ, ప్రభుత్వ రంగంలోని బ్యాంకుల షేర్లు గత యేడాది కాలంలో 250 శాతం రాబడిని అందించాయి. ఈ క్రమంలో బ్యాంకు అత్యధిక వడ్డీ రేటును పరిశీలిస్తే 7-8శాతంగా ఉంది. అంటే ద్రవ్యోల్బణాన్ని పరిగణలోకి తీసుకుంటే వడ్డీ తర్వాత కూడా లక్ష రూపాయల వాస్తవ విలువ ఏ మాత్రం మారకుండా లక్షగానే ఉంది. గత యేడాది కాలంలో బ్యాంకు ఆఫ్ బరోడా షేర్లు 55శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి. మార్కెట్లో స్టాక్ రూ.214.75 వద్ద ముగిసింది. అంటే ఒక్క యేడాదిలో రూ.లక్ష పెట్టుబడి రూ.1,55,000గా మార్చింది. మరోవైపు బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాక్ యేడాదిలో 112 శాతం రాబడిని పెట్టుబడిదారులకు అందించింది. అంటే ఒక్క యేడాదిలో లక్ష రూపాయల పెట్టుబడి రూ.2.12లక్షలుగా మారిపోయాయి.




## సెల్లెకార్ గాడ్జెట్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబరు 28:** ఇటీవలి కాలంలో చిన్న చిన్న ఐపిఒలు కూడా ఊహించని రీతిలో మంచి లాభాలను అందిస్తున్నాయి. ఏకంగా తొలిరోజే తమ ప్రతాపం చూపిస్తూ ఇన్వెస్టర్లకు మంచి రాబడిని, విలువను తెచ్చిపెడుతున్నాయి. సెల్లెకార్ గాడ్జెట్స్ ఐపిఒ మార్కెట్లో గురువారం ఎంట్రీ ఇచ్చింది. మార్కెట్లో లిస్టింగ్ సమయంలో స్టాక్ ధర రూ.92గా నమోదైంది. అరంగేట్రం చేసిన కొద్ది సేపటికే ఇన్వెస్టర్లు కొనుగోలుకు ఎగబడడంతో స్టాక్ ధర 5శాతం పెరిగింది. ఎన్‌ఎస్‌ఇ ఎస్ఎంఇ కేటగిరీలో లిస్టింగ్ అయిన స్టాక్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ రూ.87-92గా ఉన్నాయి. ప్రస్తుతం స్టాక్ ధర రూ.96.60 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది. సెల్లెకార్ గాడ్జెట్స్ ఐపిఒ 15 సెప్టెంబరు 2023న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడి, సెప్టెంబరు 20న ముగిసింది. అంటే ఐపిఒలో పాల్గొనాలంటే పెట్టుబడి దారులు కనీసం రూ. 1,10,400 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. తాజా ఐపిఒ ద్వారా




కంపెనీ మార్కెట్ల నుంచి రూ.50.77 కోట్లను సమీకరించింది. ఐపిఒ కొనసాగిన తీరును గమనిస్తే, ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన రావడంతో 116 సార్లు ఓవర్ సబ్‌స్రైబ్ అయింది. సెల్లెకార్ గాడ్జెట్స్ ఐపిఒలో రిటైల్ కోటా 124.08 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 176.54 రెట్లు, క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 57.58 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. తాజా ఐపిఒ పూర్తయిన తర్వాత ప్రమోటర్ల వాటా కంపెనీలో 69.95 శాతం నుంచి ప్రస్తుతం 51.54 శాతానికి తగ్గింది.

## అమెజాన్‌కు 'అమెరికా ఎఫ్‌టిసి' షాక్..

**వాషింగ్టన్, సెప్టెంబరు 28:** ఇ-కామర్స్ దిగ్గజంగా అమెజాన్‌కు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. అయితే అది కాస్తా ప్రత్యర్థులను అణగదొక్కుతూ గుత్తాధిపత్యాన్ని చలాయిస్తోందని ఆరోపణలు ఇచ్చాయి. ఈ వ్యవహారంపై అమెరికా యాంటీట్రస్ట్ రెగ్యులేటరీ కోర్టులో దావా వేసింది. 'ఆన్‌లైన్ ఇ-కామర్స్ ఇండస్ట్రీలో ఆధిపత్యం కోసం అమెజాన్ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడు తోంది. తన వ్యూహాలతో బలవంతంగా ప్రత్యర్థులను ఇబ్బంది పెడుతోంది. వీటికి సంబంధించిన వివరాలను మా ఫిర్యాదులో పేర్కొన్నాము' అని ఫెడరల్ ట్రేడ్ కమీషనర్ చైర్ లీనా ఖాన్ తెలిపారు. తమ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ అయ్యి, మరో చోట తమ ఉత్పత్తులను తక్కువ ధరకు విక్రయిస్తున్న కంపెనీల ర్యాంకింగ్‌ను అమెజాన్ డౌన్ గ్రేడ్ చేస్తోందని ఆమె ఆరోపించారు. ఆయా ప్రొడక్ట్స్‌ను ప్రైమ్ కస్టమర్లకు చూపించేందుకు ఖరీదైన ప్లాన్స్ కోసం సైనప్ చేయాల్సిందిగా విక్రేతలను బలవంతం చేస్తోందని ఎఫ్‌టిసి తన ఫిర్యాదులో వెల్లడించింది. 'యుఎస్ యాంటీట్రస్ట్ చట్టం చరిత్రలో ఒక్క కేసుతో ఎక్కువ మందికి మేలు చేసే సామర్థ్యం ఈ దావాకు ఉంది' అని ఎఫ్‌టిసికి చెందిన బ్యూరో ఆఫ్ కాంపిటీషన్ డిప్యూటీ డైరెక్టర్ జాన్




న్యూమాన్ అన్నారు. అయితే ఈ ఆరోపణలను అమెజాన్ తిరస్కరించింది. పోటీదారుల నుంచి వినియోగదారులను రక్షించాల్సిన తన లక్ష్యాన్ని ఎఫ్‌టిసి విస్మరించిందని అమెజాన్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ జపోల్స్కి కౌంటర్ ఇచ్చారు.

## వాణిజ్యం

### ఇన్ఫోసిస్ 'ఫెర్ఫార్మెన్స్ రివ్యూ సైకిల్ అక్టోబర్ 2023' నేడే షురూ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** దేశంలోని రెండవ అగ్రగామి టక్ కంపెనీల్లో ఒకటి ఇన్ఫోసిస్. ఇందులో పనిచేస్తున్న లక్షల మంది ఉద్యోగులు కంపెనీ చెప్పిన మాట నిలబెట్టుకుంటుందా, లేదా అనే ఆందోళనలో ఉన్నారు. ఇన్ఫోసిస్ సెప్టెంబరు 29 నుంచి 'ఫెర్ఫార్మెన్స్ రివ్యూ సైకిల్ అక్టోబర్ 2023' ని ప్రారంభించబోతోంది. కంపెనీ మేనేజర్లకు అంతర్గతంగా పంపిన ఇ-మెయిల్ విషయం వెలుగులోకి వచ్చింది. ఉద్యోగుల పని తీరున నేటి నుంచి లెక్కించనున్నారు. దీనికి సంబంధించిన రేటింగ్‌లు డిసెంబర్ మొదటి వారంలోపు వ్యక్తిగత ఉద్యోగులకు తెలియ చేయబడతాయి. అయితే గడచిన త్రైమాసికానికి సంబంధించిన జీతాల పెంపులు ఇంకా చెల్లించలేదని కంపెనీకి చెందిన నలుగురు ఉద్యోగులు ఒక కథనంలో




వెల్లడించారు. సెప్టెంబరుతో రెండవ త్రైమాసికం ముగుస్తూ కొత్త అప్రైజర్ సైకిల్ మొదలవుతున్నప్పటికీ, టెక్‌దిగ్గజం గతంలో ఇవ్వాల్సిన హైక్స్, ఇంక్రిమెంట్లను చెల్లించలేదని ఉద్యోగులు వాపోతున్నారు. అక్టోబరు 2021 నుంచి సెప్టెంబరు 2022 వరకు టెక్కీలు జీతం పెంపును పొందలేదు. ఇది కాకుండా పెండింగ్‌లో ఉన్న పెంపు నుంచి వచ్చే డబ్బు రాబోయే ఇంక్రిమెంట్ సైకిల్‌తో కలుపబడుతుందా, లేదా వదిలివేయబడుతుందా అనేదానిపై కూడా ఉద్యోగులకు స్పష్టతలేదు. సాధారణంగా జూన్-జులై నెలల్లో కంపెనీలు పనితీరు ఆధారంగా పెంచిన జీతాలను ఉద్యోగులకు అందిస్తుంటాయి. అయితే ఒక ఉద్యోగి వెల్లడించిన సమాచారం ప్రకారం, సెల్ఫ్ అచీవ్‌మెంట్స్, పర్ఫామెన్స్ త్వరలో అందించాల్సి ఉందని తెలిపారు. గత యేడాది కూడా ఈ ప్రక్రియ జరిగిందని, రేటింగ్స్ కూడా ఇచ్చారని చెప్పాడు. కానీ ఇప్పటి వరకు దానికి సంబంధించిన పెంచిన జీతాలు ఇప్పటి వరకు అందలేదని వెల్లడించాడు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వార్షిక వేతనాల పెంపును పరిశీలిస్తున్నట్లు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ నిలంజన్ రాయ్ తెలిపారు. వ్యాపార అనిశ్చితులు, సవాళ్లు కొనసాగుతున్న వేళ మరికొన్నాళ్లు ఐటి పరిశ్రమ ఒడుదుడుకుల్లో ఉంటుందని అన్నారు. కంపెనీల ఆదాయాలు, వ్యాపార మార్జిన్లు కూడా భారీగా ప్రభావితం కావడంతో వేతనాల పెంపులను కంపెనీలు తాత్కాలికంగా వాయిదా వేస్తూ వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఈసారైనా ఇచ్చిన మాట కంపెనీలు నిలబెట్టుకుంటుందో లేదో చూడాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.